సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ https://www.suryaepaper.com
శుక్రవారం | 6 ఫిబ్రవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 107
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుల పక్షం పంచమి రా.2.46, హస్త రా.2.05, వర్జ్యం ఉ.9.41 నుంచి 11.22 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.50 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.36 నుంచి 1.21 వరకు

## హస్తం పార్టీకి నో విజన్, నో ప్లాన్

# నో ఐడియా



● వికసిత్ భారత్ లక్ష్యంగా 9 దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు ● కాంగ్రెస్ రైతుల్ని మోసం చేసింది ● చిన్నకారు రైతుల గురించి పట్టని పార్టీ

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు ● దేశ అత్యున్నత పదవిని అవమానించిన విపక్షాలు ● రాజ్యసభలో ప్రధాని మోడీ ఫైర్ స్పీచ్

బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాల వాకౌట్ చేశాయి. మరోవైపు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ప్రధాని మోదీ సెటైరికల్ కామెంట్స్ చేశారు. మీరు కూర్చునే నినాదాలు చేయొచ్చు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. భారత ఆర్థిక వ్యవస్థ, ఇటీవల పలు దేశాలతో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్స్ గురించి సభకు వివరించారు. ప్రతిపక్షాల నిరసనల మధ్య సభలో ప్రధాని ప్రసంగించారు. ఆయన ప్రసంగానికి నిరసనగా విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ఆర్థిక వ్యవస్థపై విపక్షాలకు అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పాలనలో బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని చెప్పారు. రాజ్యసభలో చర్చ జరిగే సమయంలో విపక్షాలు హుందాగా ఉండాలని, కానీ వారు అనుచితంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 9 దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని ప్రధాని వెల్లడించారు.

వివరాలు-6లో



## కల్తీ నెయ్యి కేసులో

# క్లీన్ చిట్ ఎవరిచ్చారు?

● పాల నుంచి వచ్చిన నెయ్యి కాదది కల్తీపై సీబీఐ స్పష్టత ● కల్తీ నెయ్యితో చేసిన లడ్డూలనే ఆయోధ్య రామమందిర విగ్రహ ప్రతిష్ఠకు పంపారు ● తప్పు చేసినవారు ఏడుకొండలవాడికి క్షమాపణ చెప్పి తీరాలి ● కల్తీ నెయ్యి దోషుల్ని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు ● ఏడుకొండల వాడికి రెండు కొండలు చాలన్న వారసత్వం వారిది ● మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్, బీజేపీ అధ్యక్షుడు మాధవ్, తదితర మంత్రులు

వివరాలు-6లో

## భారత్, అమెరికా ట్రేడ్ డీల్‌పై వచ్చేవారం సంతకాలు

తొలి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం సిద్ధమైందని పీయూశ్ గోయల్ ప్రకటన



6 లో

## మోడీపై దాడికి ప్లాన్!

● ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు విపక్షం పథక రచన ● ప్రశ్నోత్తరాల సమయంలో వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టిన విపక్ష సభ్యులు



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమెరికా 'ఫోర్జ్'కు

# భారత్ మద్దతు

● మోడీ, ట్రంప్ ఫోన్ కాల్ సంభాషణ తర్వాత ట్రేడ్ డీల్ ● కొన్ని దేశాల అదుపులోనే రేర్‌ఎర్త్ మినరల్స్ ఉండటం రిస్క్ ● భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్



6 లో

అరుదైన ఖనిజ నిక్షేపాలకు సంబంధించి అమెరికా ప్రారంభించిన 'ఫోరమ్ ఆన్ రిసోర్స్, జియో స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్' (ఫోర్జ్)కు భారత మద్దతు ఉంటుందని విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ వెల్లడించారు. ఇటీవలే ఖరారైన భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందానికి ప్రస్తుతం ఇరుపక్షాలు తుది మెరుగులు దిద్దుతున్నాయని ఆయన తెలిపారు.

## స్వయం సమృద్ధి

# సంస్థలుగా ఎఫ్.పి.ఓలు




2 లో

గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో అనుసంధానం చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ప్రధాన కార్యాలయంలో ఎఫ్.పి.ఓలకు సాంకేతిక సహకారం అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల (ఎన్ జి వోల) ప్రతినిధులు, సెర్ప్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## సిట్ రిపోర్ట్‌పై

# ఏకసభ్య కమిషన్ !

● తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో కూటమి సర్కార్ సంచలన నిర్ణయం ● సీబీఐ అధికారులు తయారు చేసిన రిపోర్ట్‌పై విచారణ ● కేసుకు సంబంధించిన అన్ని రిపోర్టులను కమిటీ ముందు ఉంచుతాము ● తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సీఎం చంద్రబాబు తీవ్ర హెచ్చరికలు

తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో చంద్రబాబు నేతృ త్వంలోని కూటమి సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో ఏకసభ్య కమిటీని నియమి స్తున్నట్లు ప్రకటించింది. ఈ కమిటీ.. సీబీఐ అధికారులు తయారు చేసిన రిపోర్ట్ పై విచారణ జరపనున్నట్లు వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని రిపోర్టులను కమిటీ ముందు ఉంచుతామని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రశక్తే లేదని స్పష్టం చేశారు.



2 లో

## అంతా ఇంతే!




దాడుల నుంచి రక్షించుకునేందుకట !

## రాయలసీమ అభివృద్ధిపై

# చర్చకు జగన్ సిద్ధమా?

● రాయలసీమకు ఎవరు ఏం చేశారో అసెంబ్లీలో చర్చ పెట్టేందుకు సిద్ధం ● దమ్ముంటే 11వ తేదీ 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి ● ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకే వైసీపీ దొంగ దీక్షలు ● ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

గత ఐదేళ్లు రాయలసీమను నిర్లక్ష్యం చేసిన జగన్ నేడు దీక్షల పేరుతో డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి మండిపడ్డారు. రాయలసీమకు మీ ప్రభుత్వంలో మీరు చేసింది, మా ప్రభుత్వంలో మేం ఏం చేశామో చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే వైసీపీ నేతలు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈ మేరకు గురువారం ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ లో పెడితే... అందులో కనీసం రూ.2 వేల కోట్లు కూడా రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదు.



2 లో

## విద్యుత్ శాఖపై 95%

# సంతృప్తి స్థాయే లక్ష్యం

● 19 నెలల్లో ఒక్క రూపాయి ఛార్జీ కూడా పెంచలేదు ● ఆర్డీఎస్ఎస్‌తో గ్రామాల్లోనూ 24 గంటల విద్యుత్ సరఫరా ● 75000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం ● వైసీపీ ప్రభుత్వంలో పెంచిన కరెంట్ బిల్లులపై వాళ్లే ధర్నాలు ● గొడవలు సృష్టించి జనాల్లోకి వెళ్లాలని జగన్ ప్రయత్నం ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజల్లో విద్యుత్ శాఖపై 95 శాతం సంతృప్తి స్థాయి కలగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు వెళు _తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం పర్యటించారు. మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేటతో పాటు టేకి గ్రామంలో ఒక్కొక్కటి రూ.2.61 కోట్లతో నిర్మించిన 33ల11 కేవీ సబ్ స్టేషన్లను మంత్రి ప్రారంభించారు.



2 లో

## బొగ్గు గనిలో

# పేలుడు



6 లో

● మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు ● ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి ● మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం ● ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

సూర్య
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026




# కల్తీ నెయ్యి కేసులో క్లీన్ చిట్ ఎవరిచ్చారు?

● పాల నుంచి వచ్చిన నెయ్యి కాదది కల్తీపై సీబీఐ స్పష్టత ● కల్తీ నెయ్యితో చేసిన లడ్డూలనే అయోధ్య రామమందిర విగ్రహ ప్రతిష్ఠకు పంపారు ● తప్పు చేసినవారు ఏడుకొండలవాడికి క్షమాపణ చెప్పి తీరాలి ● కల్తీ నెయ్యి దోషుల్ని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు ● ఏడుకొండల వాడికి రెండు కొండలు చాలన్న వారసత్వం వారిది ● తిరుమల పవిత్రతను దిగజార్చేందుకు ఏ స్థాయికైనా దిగజారుతారు ● భగవంతుడి మీద పగ పట్టిన వారు మట్టికొట్టుకుపోతారు ● మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్, బీజేపీ అధ్యక్షుడు మాధవ్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఏడుకొండలవాడికి రెండు కొండలు చాలు అన్న ఆలోచనా విధానం నుంచి, వెంకటేశ్వరస్వామికి ఉన్నది రెండే కొండలు అన్న వారసత్వం నుంచి పుట్టినవారు తిరుమల పవిత్రతను దిగజార్చేందుకు ఏ స్థాయికైనా దిగజారు తార'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వారు భగవంతుడి మీదే పగ పట్టారన్నారు. భగవంతుడి మీద పగ పట్టిన వారు మట్టి కొట్టుకుపోతారని తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదు. లడ్డూ తయారీకి వినియో గించిన నెయ్యి అసలు పాల నుంచి చేసిందే కాదని రిపోర్టులో పేర్కొన్నట్టు చెప్పారు. చేసిన తప్పుకి క్షమాపణ కోరకుండా ఎదురు మమ్మల్ని క్షమాపణ చెప్పమని బుకాయి స్తున్నారన్నారు. ఇది హిందూ విశ్వాసాల మీద జరిగిన దాడి. తప్పు చేసిన వారు ఏడుకొండల వాడికి క్షమాపణ చెప్పి తీరాల్సిందే. కల్తీ నెయ్యి కేసులో దోషుల్లో ఏ ఒక్కరినీ కూటమి ప్రభుత్వం వదలదని హెచ్చరించారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో బిజెపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, సహచర మంత్రులతో సమావేశం అయ్యారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మతం, ధర్మం చాలా లోతైన అంశాలు. చాలా సున్నితమైనవి కూడా. అలాంటి వ్యవహారాల్లో ఒక్క మాట మాట్లాడాలన్నా చాలా ఆలోచించి మాట్లాడాలి. ముఖ్యమంత్రి , మేము కూడా మాట్లాడే సమయంలో సంయమనంతో, ఎలాంటి పర్యవసానాలు ఎదుర్కోవాలి అన్నది ఆలోచించే మాట్లాడుతాం.

**దేవాలయాలపై దాడులు జరిగితే పిచ్చోడిపనన్నారు**

2019 నుంచి 2024 వరకు జరిగిన వైసీపీ పాలనలో ఎన్నో దేవాలయాలపై దాడులు జరిగాయి. అన్నీ మతపరంగా సున్నితమైన అంశాలే. రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేస్తే ఎవరో ఆకతాయి చేశాడు. పిచ్చోడు చేశాడని చెప్పారు. పిఠాపురంలో దేవతా విగ్రహాలకు అశుద్ధం పూస్తే అదీ పిచ్చోడి పనే అన్నారు. కనకదుర్గమ్మ ఆలయంలో వెండి సింహాలు చోరీకి గురై పోతే కొత్తది కొనుక్కోవచ్చంటూ తేలికగా మాట్లాడారు. అంతర్వేదిలో రథం తగులబెడితే అదీ ఎవరో పిచ్చోడి పనే అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు 219కి పైగా జరిగాయి. ఒక్క అంశంలోనూ సరైన చర్యలు తీసుకున్నది లేదు. ఇలాంటి అంశాల్లో ఏ రోజూ రాజకీయ ప్రయోజనాల గురించి ఆలోచించలేదు.

**జంతు కొవ్వు ఉందని ఎన్డీడీబీ. రిపోర్టు చెప్పింది**

వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత రక్షించబడిన చంద్రబాబు నాయుడు ఇలాంటి అంశాల్లో చాలా అప్రమత్తంగా మాట్లాడుతారు. ఎన్నికల అనంతరం ఎన్డీఏ పక్షాల సమావేశంలో ఆయన కల్తీ నెయ్యికి సంబంధించి నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డు(ఎన్.డి.డి.బి) రిపోర్టును మా అందరికీ చదివి వినిపించారు. ఒక రిపోర్టులో విజిటెబుల్ ఆయిల్స్ ఉన్నాయని ఉంది. వాళ్లు ఏ స్థాయిలో కల్తీకి పాల్పడ్డారని చెబుతూ అసలు ఆ ద్రావకంలో నెయ్యే లేదని, ఫిష్ ఆయిల్, బీఫ్ ఆయిల్, పంది కొవ్వు లాంటివి ఉన్నాయని రిపోర్టులో ప్రస్తావించారు. ఇది చాలా సున్నితమైన అంశం. పర్యవసానాలు ఎలా ఉంటాయి అని ఆలోచించే ముందుకు వెళ్లాం. చెప్పకపోతే తెలిసీ ఎందుకు మాట్లాడలేదు అన్న ప్రశ్న ఎదుర్కోవాల్సి వస్తుంది. రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడాం అనుకోవడానికి అప్పుడే అధికారంలోకి వచ్చాం. ఐదేళ్లు మేమే పాలనలో ఉంటాం. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రాజకీయం చేయాల్సిన అవసరం మాకు ఏం ఉంటుంది. విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లపోతే మాదే తప్పు అవుతుందని మాత్రమే ఆలోచన చేశాం. హైందవ సంస్కృతిని అపవిత్రం చేసినప్పుడు మాట్లాడక పోవడం తప్పనిపించి గొంతు విప్పాం. వ్యవహారం సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. విచారణ జరపాలనుకున్నాం.

**నెయ్యే లేకుండా లడ్డూ ప్రసాదం చేసి బుకాయిస్తున్నారు**

ఏ నివేదిక చూసినా– అస్సలు వారు నెయ్యి అని చెబుతున్నదానిలో నెయ్యే లేదని తేలింది. తప్పు చేసినవారు మాత్రం జంతువుల కొవ్వు లేదని చెప్పి బుకాయిస్తున్నారు. వైసీపీ హయాంలో వినియోగించిన 59.70 లక్షల కేజీల నెయ్యి వాడితే అందులో 58 లక్షల కేజీలు పామ్ ఆయిల్, మిగిలింది కెమికల్స్. విచారణలో వాటి కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులు దొరికాయి. సీబీఐ నివేదికలో ఈ నెయ్యి – పాల కొవ్వులతో చేసింది కాదు అని చెప్పింది. అందులో ఏమున్నాయన్నది నిర్ధారించలేకపోతున్నాం అని మాత్రమే చెప్పింది. ఎన్.డి.డి.బి రిపోర్టులో జంతువుల కొవ్వు కలిసిందని స్పష్టంగా ఉంది. నెయ్యి లేకుండా లడ్డూలు చేసి ఎదురు మాట్లాడుతున్నారు. 2019 నుంచి 2024 మధ్య నువ్వుల నూనె ధరే రూ. 180 నుంచి రూ. 268 ఉంది. వీరు నెయ్యి కిలో రూ. 319, రూ. 320కి కొనుగోలు చేశామంటే సాధారణ గృహిణిని అడిగినా అందులో కల్తీ ఉందని చెప్పేస్తారు. ఈ పాపం చేసిన వారికి హిందూ ధర్మం మీద గౌరవం లేదు. అలా అని ఛార్జ్ షీట్ లో ఉన్న పేర్లు చేస్తే వేరే ఏ మతానికి సంబంధం లేదు.

**కల్తీ జరిగిందని 2022లోనే తెలిసినా రిపోర్టు తొక్కిపెట్టారు**

ఇక్కడ అంతా హిందువుల మనోభావాల గురించే మాట్లాడుతున్నాం. అయోధ్య రామమందిర నిర్మాణం ఎలాంటి పరిస్థితుల మధ్య జరిగిందో దేశంలో ప్రతి ఒక్కరికీ తెలుసు. అలాంటి రామమందిరం విగ్రహ ప్రతిష్ఠకు పంపిన లక్ష లడ్డూలు ఇదే కల్తీ నెయ్యితో చేసినవి. తప్పు చేసి క్షమాపణ అడగకుండా ఎదురు మమ్మల్నే ఎదురు క్షమాపణ కోరమని అడుగుతున్నారు. భగవంతుడి మీద పగ పట్టినవాడు బతికిన దాఖలాలు లేవు. వై.ఎస్.వివేకానందరెడ్డి గారిని చంపేశారని చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారు. వీళ్లేమో అది గుండెపోటని చెబుతారు. వెండి విగ్రహాలు పోతే పోనీ అంటారు. నెయ్యిలో కల్తీ జరిగింది అంటే కల్తీయే లేదని వాదిస్తారు. ఏడుకొండల వాడికి రెండు కొండలు చాలన్న ఆలోచనా విధానం నుంచి పుట్టిన వారు ఏ స్థాయికైనా దిగజారుతారు. హిందూ ధార్మిక విలువల పరిరక్షణ వ్యవహారంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదు. నెయ్యి కల్తీ వ్యవహారంలో ఏ మతాన్ని కించపర్చడం లేదు. 2022లోనే నెయ్యిలో కల్తీ ఉందన్న వ్యవహారం బయటపడితే ఆ ల్యాబ్ నివేదికను తొక్కి పెట్టారు. అన్నీ తెలిసే అయోధ్యకి కల్తీ నెయ్యితో చేసిన లడ్డూలు పంపారు. ఇది విశ్వాసాల మీద జరిగిన దాడి. తప్పు చేసిన వారు భగవంతునికి మొకరిల్లే వరకు ఈ యుద్ధం జరుగుతుంది" అన్నారు. మీడియా సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాల పునరుద్ధరణ



అమరావతి, ఫిబ్రవరి 05: అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రసూతికి రూ.20 వేలు, వివాహానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20 వేల మేర ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం కార్మికశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల్లో ఆధునిక నైపుణ్యాలను, జీవన ప్రమాణాలను పెంచే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలు ఎల్ అండ్ టీ, ఎన్సీసీ, మిట్టల్ సహా వేర్వేరు సంస్థల సహకారంతో వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఏపీలోని కార్మికులు దేశ విదేశాల్లోని ఉపాధి అవకాశాలను దక్కించుకుని అధిక ఆదాయాన్ని ఆర్జించేలా చూడాలని సూచించారు. జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటా బేస్ ను రూపొందించాలని.. వారిలో నైపుణ్యాల స్థాయిని అంచనా వేయాలని ముఖ్యమంత్రి కార్మిక శాఖకు నిర్దేశించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ డేటా బేస్ ను అనుసంధానించటంతో పాటు కార్మికులు లేటరల్ ఎంట్రీ ద్వారా వివిధ కోర్సులు అభ్యసించి ఉన్నత విద్యార్హతను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు గణనీయంగా పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. సిమ్యులేషన్ ల్యాబ్స్ సహా ఆధునిక శిక్షణ నైపుణ్యాల ద్వారా ఉత్పాదకత పెంచే అంశంపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ రంగాలకు అవసరమైన ఆధునిక పనిముట్లను కూడా కార్మికులకు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఏపీలో ఉన్న కార్మికుల్లో సాంకేతిక పరమైన నైపుణ్యాలు పెరిగితే అధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది కార్మికులకు నైపుణ్యాలు పెంచేందుకు అనువుగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్కిల్డ్ లేబర్ ను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న వివిధ భారీ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కూడా మన యువతకు అవసరమని ఆయన అన్నారు.

# రాయలసీమ అభివృద్ధిపై చర్చకు జగన్ సిద్ధమా?

● రాయలసీమకు ఎవరు ఏం చేశారో అసెంబ్లీలో చర్చ పెట్టేందుకు సిద్ధం ● దమ్ముంటే 11వ తేదీ 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి ● ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకే వైసీపీ దొంగ దీక్షలు ● ఆర్అండ్బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ఐదేళ్లు రాయలసీమను నిర్లక్ష్యం చేసిన జగన్ నేడు దీక్షల పేరుతో డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. రాయలసీమకు మీ ప్రభుత్వంలో మీరు చేసింది, మా ప్రభుత్వంలో మేం ఏం చేశామో చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే వైసీపీ నేతలు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈ మేరకు గురువారం ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ లో పెడితే... అందులో కనీసం రూ.2 వేల కోట్లు కూడా రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదు. వర్షాభావం తక్కువగా ఉన్న రాయలసీమలో చంద్రబాబు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ కు శ్రీకారం చుడితే... రైతులకు ఎంతో ఉపయోగకరమైన డ్రిప్ ఇరిగేషన్ ను జగన్ అధికారంలోకి రాగానే రద్దు చేశాడు.

**రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు ఆగింది జగన్ హయాంలోనే**

రాయలసీమ ఎత్తిపోతల పథకం 2020లో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆగిపోయింది. ఇదే విషయాన్ని జగన్ స్నేహితుడు, తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు స్వయంగా చెప్పారు. బీఆర్ఎస్ కేసులు వేసి రాయలసీమ లిఫ్ట్ ఆపేశామని... దానిపై జగన్ ఎందుకు స్పందించడం లేదు. తన హయాంలో ఆగిపోయిన రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు నాలుగేళ్లు అధికారంలో ఉన్నా కూడా ఎందుకు జగన్ పట్టించుకోలేదు. ఎందుకు ఎన్జీటీలో ప్రభుత్వం తరపున కౌంటర్ దాఖలు చేయలేదు. అధికారం పోయిన రెండేళ్లకు జగన్ కు రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు గుర్తొచ్చింది. ప్రధాని మోదీని అనేక సార్లు ఢిల్లీలో కలిసి ఎందుకు రాయలసీమ లిఫ్ట్ పై మాట్లాడలేదు. రాయలసీమ అభివృద్ధికి సంబంధించి ఏ రంగాన్ని పట్టించుకుండా నేడు దీక్షలు చేస్తామంటే ప్రజలు నమ్మరు జగన్ రెడ్డి. కాళేశ్వరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నాడు కర్నూలులో జగన్ దీక్ష చేశాడు. అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రారంభోత్సవానికి వెళ్లి కేసీఆర్ ఇంట్లో బిర్యానీలు తిని వచ్చాడు. అప్పుడు రాయలసీమ ఎత్తిపోతల పథకం జగన్‌కు గుర్తుకు రాలేదు. కేసీఆర్ ను రాయలసీమ లిఫ్ట్ కు ఎందుకు ఒప్పించలేకపోయావు?. నేడు అధికారం కోల్పోయి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు దీక్షల పేరుతో డ్రామాలకు తెరతీశారు. రాయలసీమ పేరుతో వైఎస్ఆర్ కుటుంబం వేల కోట్లు సంపాదించింది. ఆ సొమ్ముతోనే సాక్షి పత్రికా, ఛానెల్ పెట్టారు, ప్యాలెస్ లు కట్టుకున్నారు. జగన్ రాజకీయం ఆస్తులు సంపాదించుకోవడం కోసమే తప్పితే రాయలసీమ ప్రజల కోసం, రాయలసీమ రైతుల కోసం కాదు. అధికారంలో ఉంటే ఒకలా అధికారం లేకపోతే మరోలా డ్రామాలు ఆడుటం జగన్ కే చెల్లింది.

**ముచ్చుమర్రితో 798 అడుగుల నుంచే నీటిని తీసుకోవచ్చు**

సీఎం చంద్రబాబు సారథ్యంలో 2017 లోనే ముచ్చుమర్రి వద్ద 13 పంపులతో నీటిని తరలించేలా ప్రాజెక్టును నిర్మించాం. శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా 798 అడుగుల నుంచి నీటిని తీసుకునే వెసులుబాటు ఉంది. ముచ్చుమర్రి ద్వారా కేసీ కెనాల్ కు లింకు చేసి తద్వారా తెలుగు గంగ, హెచ్ఎన్ఎస్ఎస్, ఎస్ఆర్ఎస్పీ, హంద్రీనీవాకు నీటిని తరలించే అవకాశం ఉంది. కేవలం చంద్రబాబుకు పేరు వస్తుందనే అక్కసుతోనే జగన్ రాయలసీమ లిఫ్ట్ పేరుతో అనుమతులు లేకున్నా, అనుమతులు రావని తెలిసినా పనులు మొదలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్జీటీ ఫైన్ విధించేలా పనులు చేశారు. కనీస అవగాహన లేకుండా రాయలసీమ లిఫ్ట్ పేరుతో రూ.990 కోట్ల మట్టి పనులు చేసుకొని బిల్లులు చెల్లించుకున్నారు. నిజంగా రాయలసీమకు నీరు ఇవ్వాలనే చిత్తశుద్ధి జగన్ కు ఉంటే ఎందుకు హంద్రీనీవా కాలువ విస్తరణ చేయలేదు? ఎందుకు అలగనూరు, గోరుకల్లు, శ్రీశైలం, తుంగభద్ర వంటి ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు కేటాయించలేదు. కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 60 మంది ప్రాణాలు పోయినా జగన్ పట్టించుకోలేదు. మూడేళ్లు అన్నమయ్య ప్రాజెక్టుకు అతీగతి లేదు.

**ఈ 18 నెలల్లో రాయలసీమకు రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు**

రాయలసీమలో వలసలు నివారించి పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు పనిచేస్తున్నారు. అందుకు నిదర్శనమే ఈ 18 నెలల పాలన. రూ.5 వేల కోట్ల అభివృద్ధి పనులు కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడల్లో పనులు జరుగుతున్నాయి. 18 నెలల్లో రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాయలసీమలోని నాలుగు జిల్లాలకు వచ్చాయి. 2.5 లక్షల ఉద్యోగాలు ఈ పెట్టుబడుల ద్వారా రాబోతున్నాయి. దేశంలోనే అనంతపురంను హార్టికల్చర్ హబ్ నిలబెట్టిన ఘనత చంద్రబాబుది. 18 నెలల్లోనే రూ.8 వేల కోట్లు రాయలసీమ ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసింది. హంద్రీనీవాకు రూ.3,870 కోట్లు ఖర్చు చేశాం. రికార్డ్ టైంలో 190 రోజుల్లోనే 40 టీఎంసీల నీటిని కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు తరలించాం. రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు, డ్యామ్‌లు, చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయి. నేడు కూడా 360 టీఎంసీల నీరు నిల్వ ఉంచాం. జగన్ రెడ్డి రాయలసీమకు ద్రోహం చేస్తే... చంద్రబాబు న్యాయం చేస్తున్నాం. గోరుకల్లు, అలగనూరు, శ్రీశైలం ప్రాజెక్టుల మరమ్మతులకు కూడా జగన్ నిధులు ఇవ్వలేదు. నేడు కూటమి ప్రభుత్వంలో రూ.320 కోట్లు ఈ ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు ఇచ్చింది. రాయలసీమపై మాట్లాడే హక్కు జగన్ కు లేదు. రాయలసీమకు ద్రోహం చేశారు కాబట్టే ప్రజలు మీకు బుద్ధి చెప్పారు. 52 ఎమ్మెల్యే సీట్లల్లో కేవలం 7 సీట్లు ఇచ్చి మీకు బుద్ధి చెప్పారు. అయినా మీ బుద్ధి ఇంకా మారలేదు. రాయలసీమను హర్టికల్చర్ హబ్ గా, డ్రోన్ హబ్ గా కూటమి ప్రభుత్వంలో తీర్చిద్దిదుతున్నాం. కరువు కాటకాలకు, వలసలకు నిలయమైన రాయలసీమలో నేడు అభివృద్ధి సిరులు కురుస్తున్నాయి.

**జగన్‌కు దమ్ముంటే 11 తేదీన 11 మందితో అసెంబ్లీకి రావాలి**

జగన్ నిజంగా రాయలసీమ వాడే అయితే రాయలసీమ అభివృద్ధిపై సాగునీటి ప్రాజెక్టులకు చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. దమ్ముంటే జగన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో చర్చకు రావాలి మేం సిద్ధం. ఈ నెల 11వ తేదీన జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలతో రండి. చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ప్రజలకు వాస్తవాలు ఏమిటో కూడా తెలుస్తాయి.

## స్వయం సమృద్ధి సంస్థలుగా ఎఫ్.పి.ఓలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో అనుసంధానం చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ప్రధాన కార్యాలయంలో ఎఫ్.పి.ఓలకు సాంకేతిక సహకారం అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల (ఎన్ జి వోల) ప్రతినిధులు, సెర్ప్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. సెర్ప్–ఎఫ్.పి.ఓల నిర్మాణం, వాటి బలోపేతం, ప్రస్తుత స్థాయిని అంచనా వేసేందుకు ఒక ప్రత్యేక 'టూల్' అభివృద్ధిపై చర్చించారు. 'ఒక ఎఫ్.పి.ఓ – ఒక ఉత్పత్తి' విధానంలో భాగంగా వాల్యూ చైన్ అభివృద్ధి, ఎఫ్.పి.ఓల స్థాయిలో చేపడుతున్న వివిధ జీవనోపాధి కార్యక్రమాలపై కూలంకషంగా చర్చించారు. ప్రతీ నెల, సంవత్సర కాలానికి స్పష్టమైన రోడ్ మ్యాప్, జీవనోపాధి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. విజయవంతమైన ఎఫ్.పి.ఓల కేస్ స్టడీలను వీడియో డాక్యుమెంటరీలుగా రూపొందించాలని సూచించారు.

## సిట్ రిపోర్ట్‌పై ఏకసభ్య కమిషన్!



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో ఏకసభ్య కమిటీని నియమి స్తున్నట్లు ప్రకటించింది. ఈ కమిటీ.. సీబీఐ అధికారులు తయారు చేసిన రిపోర్ట్ పై విచారణ జరపనున్నట్లు వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని రిపోర్టులను కమిటీ ముందు ఉంచుతామని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రశక్తే లేదని స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఇటీవల ఈ కేసులో దర్యాప్తు చేసిన సీబీఐ.. రిపోర్ట్‌ను కోర్టుకు సమర్పించింది. అయితే ఆ రిపోర్ట్‌లో సీబీఐ అధికారులు నెయ్యి కల్తీ అయిన మాట వాస్తవమే కానీ.. అందులో జంతువుల కొవ్వు కలిపారు అనేది అవాస్తవమని తేల్చారు. ఇప్పుడు ఇదే అంశంపై అధికార కూటమి ప్రభుత్వానికి, ప్రతిపక్ష వైసీపీకి మధ్య తీవ్ర మాటల యుద్ధానికి కారణం అయింది. సీబీఐ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని.. వైసీపీ నేతలు అటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా కూటమి నేతలపై తీవ్రంగా మండిపడుతుండగా.. అటు అధికార వర్గం కూడా ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు చేస్తోంది. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై తాజాగా సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి నారా లోకేష్ మీడియా సమావేశం నిర్వహించారు.

# విద్యుత్ శాఖపై 95 శాతం సంతృప్తి స్థాయే లక్ష్యం

● 19 నెలల్లో ఒక్క రూపాయి ఛార్జీ కూడా పెంచలేదు ● ఆర్డీఎస్ఎస్ తో గ్రామాల్లోనూ 24 గంటల విద్యుత్ సరఫరా ● 75000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం ● వైసీపీ ప్రభుత్వంలో పెంచిన కరెంట్ బిల్లులపై వాళ్లే ధర్నాలు ● గొడవలు సృష్టించి జనాల్లోకి వెళ్లాలని జగన్ ప్రయత్నం ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



మండపేట: ప్రజల్లో విద్యుత్ శాఖపై 95 శాతం సంతృప్తి స్థాయి కలగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం పర్యటించారు. మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేటతో పాటు టేకి గ్రామంలో ఒక్కొక్కటి రూ.2.61 కోట్లతో నిర్మించిన 33ల11 కేవీ సబ్ స్టేషన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో ఒక్క రూపాయి విద్యుత్ ఛార్జీ కూడా పెంచలేదన్నారు. విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబుకు ఎంతో అనుభవం ఉందని, ఆయన అనుభవంతోనే వైసీపీ ధ్వంసం చేసిన విద్యుత్ వ్యవస్థను మరలా గాడిలో పెడుతున్నామన్నారు. ఎక్కడా లో ఓల్టేజ్ సమస్య లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 200 సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కొన్ని నిర్మాణం పూర్తి కాగా, మరికొన్ని నిర్మాణ దశలోనూ, ఇంకొన్ని టెండర్ దశలోనూ ఉన్నాయని తెలిపారు. లిఒక్కో యూనిట్ పై రూ.1.19 తగ్గింపు.....లి విద్యుత్ శాఖకు సంబంధించి ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లాలో రూ.175 కోట్లలో నిర్మాణ పనులు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఆర్టీఎస్ఎస్ పనులతో ఫీడర్ల బైఫరికేషన్ చేస్తున్నామని పేర్కొన్నారు. దీంతో రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను అందించడంతో పాటు వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 75,000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అన్ని వనరులూ ఉన్నా... గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క యూనిట్ విద్యుత్ ను కూడా అదనంగా ఉత్పత్తి చేయలేదని విమర్శించారు. ప్రైవేటు సంస్థల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేయడంతో ప్రజలపై రూ.30 వేల కోట్ల అదనపు భారం పడిందన్నారు. తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పెంచిన ఛార్జీలపై వాళ్లే ధర్నాలు చేస్తున్నారని, వారు పెంచిన విద్యుత్ ఛార్జీలపై అసెంబ్లీలోనూ ప్రశ్నలు వేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో డిసెంబర్ లో ఏపీఈఆర్సీ రూ.5 వేల కోట్ల భారం ప్రజలపై వేసిందన్నారు. ఆ భారాన్ని ప్రజలపై వేయకుండా కూటమి ప్రభుత్వమే భరించే విధంగా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. అదే విధంగా వైసీపీ ట్రూ అప్ చేసిన 40 పైసల్లో ఇప్పటికే 13 పైసలు ట్రూ డౌన్ చేశామని, మిగిలిన మొత్తాన్నీ త్వరలోనే ట్రూ డౌన్ చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల సమయానికి ఒక్కో యూనిట్ కు రూ.1.19 తగ్గించేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. లిఅభ్యంతరకర భాషతో రెచ్చగొడుతున్నారు....లి వైసీపీ నేతలు అభ్యంతరకర భాషతో తెలుగుదేశం శ్రేణులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. గొడవలను ప్రోత్సహించి, గొడవలు సృష్టించి ప్రజల్లోకి వెళ్లడానికి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. సీఎంగా చేసిన వ్యక్తి మాట్లాడకూడని, సభ్య సమాజం అసహ్యించుకునే విధంగా జగన్ మాటలు ఉన్నాయని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలకు కూడా ఒక వేదిక ఉందని తెలిపిన మంత్రి., ప్రజల ఓట్లతో గెలిచిన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఒక్క రోజు కూడా అసెంబ్లీకి రాలేదని తెలిపారు. గత ప్రతిపక్షంలో తాము 15 మందిమే ఉన్నా ప్రజా సమస్యలపై పోరాడామని ఆయన గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో చదివే పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలన్న ధ్యేయంతో పని చేస్తున్నామని వెల్లడించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా రూ.33 వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్, రైతులకు రూ.20,000 ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. తల్లికి వందనంతో రూ.10,000 కోట్లను పిల్లల కోసం తల్లుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో పాటు స్థానిక కూటమి నేతలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయాలి



అమరావతి, ఫిబ్రవరి 05 : ఎస్సి సబ్ ప్లాన్ నిధులు 100 శాతం ఖర్చు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారులతో మంత్రి డిఎస్ బీవీ స్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సి సబ్ ప్లాన్ నిధులు, ఎస్సి అట్రాసిటీ బాధితులకు పరిహారం, నూతన హాస్టళ్ల నిర్మాణం, హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, అడ్మిషన్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఎస్సి సబ్ ప్లాన్ నిధుల వినియోగానికి యాక్షన్ ప్లాన్ రూపొందించి 100 శాతం నిధులు ఖర్చు చేయాలి. వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని హాస్టళ్లలో అడ్మిషన్లు 100 పూర్తి కావాలి. పీఎం అజయ్ కింద నిర్మిస్తున్న నూతన హాస్టళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి. సంక్షేమ హాస్టళ్లు, అంబేద్కర్ గురుకులాల్లో త్వరితగతిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. అద్దె భవనాల్లో ఉన్న హాస్టళ్లకు శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## శాంతి దిశగా మణిపూర్ అడుగులు

మణిపూర్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ నాయకుడు యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. గత కొంతకాలంగా మణిపూర్ తీవ్రమైన సామాజిక అస్థిరత మరియు జాతి వైషమ్యాలతో సతమతమవుతున్న తరుణంలో, ఈ నాయకత్వ మార్పును కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించడం మరియు వివిధ వర్గాల మధ్య చితికిపోయిన సామాజిక బంధాలను మళ్ళీ బలోపేతం చేయడం నూతన ముఖ్యమంత్రి ముందున్న ప్రాథమిక బాధ్యత. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా అభినందనలు తెలపడం ద్వారా, మణిపూర్ అభివృద్ధికి కేంద్రం పూర్తి మద్దతు ఇస్తుందనే బలమైన సంకేతాన్ని పంపారు. రాష్ట్రంలోని విభిన్న తెగల మధ్య నమ్మకాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను నియమించింది. కుకీ వర్గానికి చెందిన నెమ్చా కిప్గెన్ మరియు నాగ వర్గానికి చెందిన లోసీ దిఖో ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేప ట్టారు. ముఖ్యమంత్రిగా మైతేయి వర్గానికి చెందిన ఖేమ్‌చంద్ సింగ్ ఉండగా, కొండ ప్రాంతాల్లో ప్రభావం చూపే కుకీ మరియు నాగ వర్గాలకు ఈ స్థాయిలో ప్రాతినిధ్యం కల్పించడం ఒక గొప్ప పరిణామం. ఈ సమ్మిళిత పాలనా విధానం వల్ల మైదాన మరియు కొండ ప్రాంతాల మధ్య ఉన్న విభేదాలు తొలగి, అన్ని తెగలకు ప్రభుత్వంలో సమాన వాటా ఉందనే భావన కలుగుతుంది. ఇది దీర్ఘకాలిక శాంతికి బలమైన పునా దిగా మారుతుంది. మణిపూర్ గతాన్ని పరిశీలిస్తే, అక్కడ తెగల మధ్య ఉన్న భూమి వివాదాలు మరియు రిజర్వేషన్ల అంశాలు తీవ్ర అశాంతికి దారితీశాయి. హింసాత్మక ఘటనల వల్ల వేలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి నిరాశ్రయులయ్యారు. ఇటువంటి క్లిష్ట సమయంలో బాధ్యతలు చేపట్టిన ఈ నూతన నాయకత్వ త్రియం, క్షేత్రస్థాయిలో ప్రజల గాయాలను మాన్పడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. బాధితులకు తక్షణ పునరావాసం కల్పించడం మరియు ఆయుధ సంస్కృతిని వీడి ప్రజలందరూ ప్రధాన స్రవంతిలో కలిసేలా చేయడం ఈ ప్రభుత్వ కర్తవ్యం. విద్వేషాలను పక్కన పెట్టి సోదరభావాన్ని పెంపొందించేలా ప్రత్యేక కార్యాచరణను ప్రభుత్వం అమలు చేయవలసి ఉంటుంది. ఈశాన్య భారతదేశాన్ని సంఘర్షణ రహిత ప్రాంతంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మక చర్యలు తీసుకుంటోంది. మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అనుసంధానం మరియు పొరుగు దేశాలతో వాణిజ్య సంబంధాలను పటిష్టం చేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని ఆర్థిక హబ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే కాకుండా, యువతకు నాణ్యమైన విద్య మరియు ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా తీవ్రవాదం వైపు వారు మళ్లకుండా చూడవచ్చు. స్థానిక సంస్కృతులను గౌరవిస్తూనే జాతీయ సమగ్రతను కాపాడటం అనే సూత్రంపై ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

నూతన ముఖ్యమంత్రి ఖేమ్‌చంద్ సింగ్ మరియు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల సమన్వయం మణిపూర్ భవిష్యత్తును నిర్ణయించబోతోంది. అన్ని వర్గాల ప్రజలను ఒప్పించి, అభివృద్ధి పథంలో నడిపించగలిగితేనే మణిపూర్ తిరిగి ప్రశాంతతను సంతరించుకుంటుంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక ప్యాకేజీలను సక్రమంగా వినియోగించి, అభివృద్ధి ఫలాలు మారుమూల గ్రామాల వరకు చేరేలా చూడాలి.

మణిపూర్‌లో నెలకొన్న ఉద్రిక్తతలను శాశ్వతంగా తగ్గించడానికి మరియు మొత్తం ఈశాన్య భారతదేశాన్ని ప్రశాంతత వైపు నడిపించడానికి కేంద్ర ప్రభుత్వం బహుముఖ వ్యూహాలను అనుసరించడం అత్యంత అవసరం. మణిపూర్ విషయంలో కేవలం రాజకీయ నాయకత్వ మార్పు మాత్రమే సరిపోదు, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉన్న సామాజిక అంతరాలను తొలగించడానికి ఒక ప్రత్యేక కార్యాచరణ ఉండాలి. ప్రభుత్వం తక్షణమే మైతేయి, కుకీ మరియు నాగ వర్గాల ప్రతినిధులతో కూడిన ఒక అత్యున్నత స్థాయి శాంతి మండలిని ఏర్పాటు చేయాలి. ఈ మండలి ప్రతి గ్రామంలో పర్యటించి, పరస్పర విద్వేషాలను తగ్గించేలా ప్రజలతో నేరుగా చర్చలు జరపాలి. బాధితులకు అందే పరిహారం మరియు పునరావాసం విషయంలో ఎటువంటి వివక్ష లేకుండా పారదర్శకతను పాటించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో కోల్పోయిన నమ్మకాన్ని తిరిగి పొందవచ్చు. ముఖ్యంగా మణిపూర్‌లోని కొండ ప్రాంతాలకు మరియు మైదాన ప్రాంతాలకు మధ్య ఉన్న అభివృద్ధి వ్యత్యాసాన్ని తొలగించడం ఉద్రిక్తతల ఉపశమనానికి ప్రధాన మార్గం. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, విద్యా సంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలి. దీనివల్ల తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందనే భావన గిరిజన తెగల్లో క్రమంగా తగ్గుతుంది. అలాగే మయన్మార్ సరిహద్దుల నుండి జరుగుతున్న అక్రమ చొరబాట్లను, ఆయుధాల సరఫరాను అడ్డుకోవడానికి సరిహద్దు భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సరిహద్దులను పర్యవేక్షించడం ద్వారా బాహ్య శక్తుల ప్రమేయాన్ని అరికట్టవచ్చు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారు ఆయుధాల వైపు ఆకర్షితులు కాకుండా చూడటం ద్వారా అంతర్గత భద్రతను పటిష్టం చేయవచ్చు.

మొత్తం ఈశాన్య భారతం విషయానికి వస్తే, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని కేవలం భద్రతా పరమైన కోణంలోనే కాకుండా, దేశ అభివృద్ధికి ఒక కీలక భాగస్వామిగా చూడాలి. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న అపారమైన ప్రకృతి వనరులను, పర్యాటక రంగం మరియు జల విద్యుత్ ప్రాజెక్టులను శాస్త్రీయంగా అభివృద్ధి చేయడం ద్వారా ఆ ప్రాంత ఆర్థిక స్థితిగతులను మార్చవచ్చు. లుక్ ఈస్ట్ పాలసీని మరింత బలోపేతం చేస్తూ, ఆగ్నేయాసియా దేశాలతో ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలను పెంపొందించాలి. రహదారులు, రైల్వేలు మరియు విమానయాన రంగాలను అనుసంధానించడం ద్వారా ఈ ప్రాంత ప్రజలు ప్రధాన భూభాగంలోని ప్రజలతో మరింత దగ్గరయ్యేలా చూడాలి.

ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న వివిధ తెగల సంస్కృతులను, ఆచారాలను మరియు హక్కులను కాపాడతామనే గట్టి భరోసాను కేంద్రం కల్పించాలి. వారి ప్రత్యేక అస్తిత్వానికి ఎటువంటి భంగం కలగదని రాజ్యాంగబద్ధమైన హామీలు ఇవ్వడం ద్వారా విచ్ఛిన్నకర శక్తుల ప్రభావం తగ్గుతుంది. అంతేకాకుండా, తీవ్రవాదాన్ని వీడి ప్రధాన స్రవంతిలో కలిసే గ్రూపులకు పునరావాసం మరియు గౌరవప్రదమైన జీవితాన్ని అందించేలా ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలి. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదాలను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకోవడానికి కేంద్రం ఒక మధ్యవర్తిగా చొరవ చూపాలి.

ప్రభుత్వ యంత్రాంగం మరియు సామాన్య ప్రజల మధ్య ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్‌ను తగ్గించడం ద్వారా ఈశాన్య రాష్ట్రాల్లో శాంతిని సుస్థిరం చేయవచ్చు. డిజిటల్ కనెక్టివిటీని పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందేలా చూడాలి. స్థానిక భాషల్లో విద్యను ప్రోత్సహించడం మరియు వారి ప్రతిభను జాతీయ స్థాయిలో గుర్తించడం ద్వారా ఈశాన్య రాష్ట్రాల ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపవచ్చు. అభివృద్ధి మరియు ఆత్మీయత అనే రెండు సూత్రాలతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగితే, మణిపూర్ తో పాటు మొత్తం ఈశాన్య భారతం హింసకు తావులేని మరియు దేశానికే గర్వకారణమైన ప్రాంతంగా మారుతుంది.

మణిపూర్ మరియు ఈశాన్య భారత ప్రాంతాల్లో శాంతిని సుస్థిరం చేసే దిశగా వేయాల్సిన తదుపరి అడుగులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాల విశ్లేషణ మరియు ముగింపు ఇక్కడ ఉన్నాయి: శాంతి పునరుద్ధరణ ప్రక్రియలో భాగంగా, మణిపూర్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజల మధ్య సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు సాంస్కృతిక వారధి అనే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. వివిధ తెగల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను గుర్తు చేస్తూ, పరస్పర గౌరవాన్ని పెంపొందించేలా ఉమ్మడి పండుగలు మరియు క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా విద్వేషాలను తగ్గించవచ్చు. ముఖ్యంగా మహిళా సంఘాలను మరియు మత పెద్దలను ఈ శాంతి ప్రక్రియలో భాగస్వాములను చేయడం వల్ల క్షేత్రస్థాయిలో మార్పు వేగంగా వస్తుంది. అంతేకాకుండా, విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తూ, ఈశాన్య రాష్ట్రాల వైవిధ్యతను మరియు ఐక్యతను చాటిచెప్పే పాఠ్యాంశాలను చేర్చడం ద్వారా రాబోయే తరాన్ని హింసకు దూరంగా ఉంచవచ్చు. మణిపూర్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ మరియు ఉప ముఖ్యమంత్రులు నెమ్చా కిప్గెన్, లోసీ దిఖోల నియామకం ఒక కొత్త ఆశకు ఆరంభం. కేవలం అధికార మార్పిడితోనే సమస్యలు తీరవు కానీ, ఒక సమర్థవంతమైన మరియు సమ్మిళిత నాయకత్వం ద్వారా అసాధ్యమైన దానిని సుసాధ్యం చేయవచ్చు. గతాన్ని ఒక గుణపాఠంగా తీసుకుని, భవిష్యత్తును అభివృద్ధి బాటలో నిర్మించుకోవడమే మణిపూర్ ముందున్న ఏకైక మార్గం. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రాష్ట్ర ప్రభుత్వం చూపే చిత్తశుద్ధి మరియు ప్రజల మధ్య ఉండే సోదరభావం తోడైతే మణిపూర్ మళ్ళీ తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. ఈశాన్య భారతం మొత్తం సంఘర్షణ రహితంగా మారి, దేశాభివృద్ధిలో ఒక దృఢమైన శక్తిగా నిలవాలని ఆశిద్దాం. ఇది కేవలం ఒక ప్రాంతపు విజయం మాత్రమే కాదు, భారతదేశం యొక్క అఖండతకు మరియు ప్రజాస్వామ్యానికి లభించే గొప్ప విజయం అవుతుంది.

# డేంజర్ జోన్‌లో భారత ఐటీ రంగం?



■ గత కొన్ని నెలలుగా నిలకడగా ఉన్న ఐటీ షేర్లు ■ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 300 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కోల్పోయిన సాఫ్ట్‌వేర్ రంగం ■ క్లాడ్ అనే మేధో యంత్రం ద్వారా చట్టపరమైన రంగంలో విప్లవాత్మక మార్పులు ■ పనుల్లో వేగం పెరిగినా, ఐటీ మరియు సర్వీస్ రంగాల్లోని ఉద్యోగులపై ఏఐ పెను ఒత్తిడి ■ మారుతున్న ఉద్యోగాల స్వభావంతో సృజనాత్మక సమస్య పరిష్కారం

తేజస్విని
హైదరాబాద్

బుధేవారం ఉదయం భారతీయ స్టాక్ మార్కెట్లు ప్రారంభం కావడమే భారీ నష్టాలతో మొదలయ్యాయి. ముఖ్యంగా ఐటీ ఇండెక్స్ కుప్పకూలడం ఇన్వెస్టర్లను దిగ్భ్రాంతికి గురిచేసింది. గత కొన్ని నెలలుగా నిల కడగా ఉన్న ఐటీ షేర్లు, అంతర్జాతీయ పరిణామాల వల్ల ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఇది కేవలం తాత్కాలిక సర్దుబాటు మాత్రమే కాదని, ఐటీ రంగం ఎదుర్కోబోయే ఒక పెద్ద మార్పుకు సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు. భారీగా పడిపోయిన విలువ: ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో వంటి దిగ్గజ కంపెనీల షేర్లు 6% వరకు పడిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ రంగం దాదాపు 300 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కోల్పోయింది.

**అంతర్జాతీయ ప్రభావం:** అమెరికా మార్కెట్లలో రాత్రికి రాత్రే సంభవించిన అమ్మకాల ఒత్తిడి దలాల్ స్ట్రీట్‌కు పాకింది. ముఖ్యంగా చట్టపరమైన సాఫ్ట్‌వేర్ సేవలు అందించే కంపెనీలు భారీగా నష్టపోయాయి.

**మదుపరుల భయం:** సాంకేతికత ఇంత వేగంగా మారుతుంటే, పాత పద్ధతుల్లో పనిచేసే కంపెనీలు మనుగడ సాగించగలవా అన్న అనుమానం మదుపరులలో మొదలైంది.

**ఆంత్రోపిక్ – కృత్రిమ మేధలో కొత్త విప్లవం :** ఆంత్రోపిక్ సంస్థ విడుదల చేసిన కొత్త ఏఐ టూల్స్ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఇవి కేవలం మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా, ఒక మనిషిలా పనులను స్వయంగా పూర్తి చేయగలవు.

**చట్టపరమైన సేవల ఆటోమేషన్ :**ఆంత్రోపిక్ సంస్థ తన క్లాడ్ అనే మేధో యంత్రం ద్వారా చట్టపరమైన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. సాధారణంగా న్యాయవాదులు లేదా పారాలీగల్ సిబ్బంది గంటల తరబడి చేసే ఒప్పంద పత్రాల తనిఖీ, రహస్య సమాచారఒప్పందాల సమీక్ష వంటి పను లను ఇది నిమిషాల్లో పూర్తి చేస్తోంది. సంక్లిష్టమైన న్యాయపరమైన నిబంధనలను విశ్లేషించి, వాటిలోని లోపాలను ఎత్తిచూపడం లేదా ముసాయిదాలను సిద్ధం చేయడంలో ఇది అద్భుతమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది.

ఈ పరిణామం చట్టపరమైన సాఫ్ట్‌వేర్ సేవలు అందించే కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గతంలో ఇటువంటి పనుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లను లేదా మానవ వనరులను ఆశ్రయించే విదేశీ సంస్థలు, ఇప్పుడు ఆంత్రోపిక్ అందిస్తున్న తక్కువ ఖర్చుతో కూడిన ఏఐ సేవలను ఎంచుకుంటున్నాయి. దీనివల్ల సాంప్రదాయ చట్టపరమైన పరిశోధన మరియు పత్రాల నిర్వహణ రంగంలో భారీగా ఆదాయం తగ్గే అవకాశం ఉంది.

**సహాయకుడి పాత్ర :** ఈ కొత్త ఏఐ టూల్ కేవలం సమాచారాన్ని అందించే సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదు, ఇది ఒక నిపుణుడైన డిజిటల్ సహాయకుడిలా పనిచేస్తుంది. దీనిని ఏజెంటిక్ ఏఐ అని పిలుస్తారు. అంటే, ఇది ఒక పనిని అప్పగిస్తే, ఆ పనిని పూర్తి చేయడానికి అవసరమైన వివిధ దశలను స్వయంగా ప్లాన్ చేసుకుని, ఇతర సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లను కూడా వాడుతూ పనులను ముగింపు వరకు తీసుకెళ్తుంది. దీనివల్ల ఆఫీసుల్లో జరిగే అనేక రకాల బ్యాక్–ఆఫీస్ పనుల్లో మనుషుల అవసరం భారీగా తగ్గుతోంది.

ఉదాహరణకు, సేల్స్ రిపోర్టులను తయారు చేయడం, డేటా అనలిటిక్స్ నిర్వహించడం మరియు కస్టమర్ల ఫిర్యాదులను పరిష్కరించడం వంటి పనులను ఇది అత్యంత సమర్థవంతంగా చేయగలదు. మానవ ప్రమేయం తగ్గడం వల్ల పనుల్లో వేగం పెరిగినప్పటికీ, ఐటీ మరియు సర్వీస్ రంగాల్లోని ఉద్యోగులపై ఇది పెను ఒత్తిడిని కలిగిస్తోంది. కంపెనీలు తమ నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడానికి ఇటువంటి మేధో యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నాయి.

**పరిమితులు – జాగ్రత్తలు :** ఆంత్రోపిక్ తన పరిజ్ఞానం గురించి ఒక ముఖ్యమైన హెచ్చరికను కూడా జారీ చేసింది. ఈ ఏఐ యంత్రం అందించే సమాచారం లేదా సిద్ధం చేసే పత్రాలు అన్నీ ప్రాథమికమైనవని, వాటిని న్యాయవాదులు లేదా నిపుణులు తప్పనిసరిగా పునఃపరిశీలించాలని స్పష్టం చేసింది. ఏఐ కొన్నిసార్లు తప్పుడు సమాచారాన్ని ఇచ్చే ప్రమాదం ఉన్నందున, తుది నిర్ణయం మనుషుల చేతుల్లోనే ఉండాలని సంస్థ సూచిస్తోంది. అయినప్పటికీ, ప్రాథమిక స్థాయి పనులన్నీ ఇప్పుడు ఏఐ పరం అవుతున్నాయి. గతంలో జూనియర్ ఉద్యోగులు చేసే పనులన్నీ ఈ యంత్రాలే చేసేస్తుండటంతో, నిపుణులైన మనుషులు కేవలం ఆ పనులను సరిచూసే రివ్యూయర్లుగా మాత్రమే మిగిలిపోతున్నారు. దీనివల్ల ప్రాథమిక నైపుణ్యం కలిగిన వారికి అవకాశాలు తగ్గిపోతున్నాయి. కేవలం తుది తనిఖీ కోసం మాత్రమే మనుషులు అవసరమయ్యే పరిస్థితి రావడం అనేది ఐటీ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు.

**సాఫ్ట్‌వేర్ రంగంపై ప్రభావం – మారుతున్న సమీకరణాలు :** కృత్రిమ మేధ ప్రభావం కేవలం ఒక రంగానికి పరిమితం కాకుండా, మొత్తం సాఫ్ట్‌వేర్ సేవా రంగాన్ని చుట్టుముడుతోంది. దీనికి సంబంధించిన ప్రధాన అంశాల విశ్లేషణ ఇక్కడ ఉంది:

**ఖర్చు తగ్గింపు – ఉత్పాదకత పెంపు :** గతంలో ఒక పెద్ద సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి వందలాది మంది ఇంజనీర్లు నెలల తరబడి శ్రమించాల్సి వచ్చేది. కానీ ఆంత్రోపిక్ వంటి ఆధునిక ఏఐ పరికరాలు ఇప్పుడు ఆ పనులను అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నాయి. కోడింగ్ రాయడం, అందులోని లోపాలను సరిదిద్దడం (టెస్టింగ్) వంటి పనులు ఏఐ సహాయంతో తక్కువ సమయంలోనే పూర్తవుతున్నాయి. దీనివల్ల కంపెనీలకు మనుషులపై పెట్టే పెట్టుబడి మరియు సమయం భారీగా ఆదా అవుతున్నాయి.

అయితే, ఈ ఉత్పాదకత పెరుగుదల ఐటీ కంపెనీల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. విదేశీ క్లయింట్లు ఇప్పుడు తమ పనులు ఏఐ వల్ల వేగంగా అయిపోతున్నాయని గమనిస్తున్నారు. ఫలితంగా, గతంలో కోట్లాది రూపాయలు వెచ్చించిన ప్రాజెక్టులకు ఇప్పుడు బడ్జెట్‌ను భారీగా తగ్గిస్తున్నారు. మనుషులు చేసే పని గంటల ఆధారంగా డబ్బులు చెల్లించే విధానం క్రమంగా కనుమరుగవుతుండటంతో ఐటీ సంస్థల ఆదాయం తగ్గుముఖం పడుతోంది.

**ధరల తగ్గింపు ఒత్తిడి :** సాఫ్ట్‌వేర్ సేవలు అందించే మార్కెట్‌లో ఇప్పుడు పోటీ పెరిగింది. ఏఐ టూల్స్ అందుబాటులోకి రావడంతో, చిన్న కంపెనీలు కూడా పెద్ద సంస్థలతో సమానంగా నాణ్యమైన సేవలను తక్కువ ధరకే అందించగలుగుతున్నాయి. దీనివల్ల టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ కంపెనీలపై తమ సేవల ధరలను తగ్గించాలనే ఒత్తిడి పెరుగుతోంది. క్లయింట్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలను ఆశిస్తుండటంతో, ఐటీ కంపెనీలు తమ లాభాల మార్జిన్‌ను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ ధరల తగ్గింపు ఒత్తిడి వల్ల కంపెనీల ఆర్థిక స్థితిగతులు ప్రభావితమవుతున్నాయి. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉండే అధిక లాభాలు ఇప్పుడు తగ్గుతున్నాయి. కంపెనీలు తమ నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవడానికి ఉద్యోగుల ప్రయోజనాలను తగ్గించడం లేదా కొత్త నియామకాలను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకోవాల్సి వస్తోంది. ఇది దీర్ఘకాలంలో కంపెనీల మార్కెట్ విలువపై మరియు పెట్టుబడిదారుల నమ్మకంపై ప్రభావం చూపుతోంది.

**పాత పద్ధతులకు స్వస్తి :** ఇకపై కేవలం సాధారణ కోడింగ్ రాయడం లేదా డేటా ఎంట్రీ చేయడం వంటి పనులతో ఐటీ కంపెనీలు మనుగడ సాగించడం అసాధ్యమని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రాథమిక పనుల ద్వారానే ఎక్కువ ఉపాధి లభించేది. కానీ ఇప్పుడు ఆ పనులన్నీ కృత్రిమ మేధ అత్యంత కచ్చితత్వంతో చేస్తోంది. దీనివల్ల పాత పద్ధతులను నమ్ముకున్న కంపెనీలు మార్కెట్ నుండి తప్పుకోవాల్సిన ప్రమాదం ఉంది. భవిష్యత్తులో కంపెనీలు తమ ఉనికిని కాపాడుకోవాలంటే ఏఐ–మొదటి విధానాన్ని అవలంబించాలి. అంటే ప్రతి పనిలోనూ కృత్రిమ మేధను అంతర్భాగం చేస్తూ, మనుషులు చేయలేని సంక్లిష్టమైన మరియు సృజనాత్మకమైన పనులపై దృష్టి సారించాలి. కేవలం సేవా ప్రదాతలుగానే కాకుండా, కొత్త టెక్నాలజీలను సృష్టించే ఆవిష్కర్తలుగా మారితేనే భారతీయ ఐటీ రంగం ఈ మార్పును తట్టుకొని నిలబడగలదు.

**భారతీయ ఐటీ కంపెనీల భవిష్యత్తు –సవాలు :** భారతీయ ఐటీ రంగం ప్రధానంగా మనుషుల శ్రమపై ఆధారపడి ఉంటుంది. దశాబ్దాలుగా మన దేశ బలం అయిన అధిక సంఖ్యలో ప్రతిభావంతులైన ఇంజనీర్లు ఉండటం అనేది ఇప్పుడు ఏఐ రాకతో ఒక సవాలుగా మారింది.

**వ్యాపార శైలి మార్పు :** భారతదేశంలోని ఐటీ కంపెనీలు ఇప్పటివరకు అవుట్‌సోర్సింగ్ మోడల్‌పై నడిచాయి. అంటే విదేశీ క్లయింట్లకు అవసరమైన పనులను ఇక్కడి ఇంజనీర్ల ద్వారా పూర్తి చేయడం. అయితే, ఆంత్రోపిక్ వంటి ఏఐ టూల్స్ ఇప్పుడు మనుషుల అవసరం లేకుండానే కోడింగ్ మరియు డేటా పనులను చేస్తున్నాయి. కాబట్టి, భారతీయ కంపెనీలు కేవలం మనుషుల పని గంటలను అమ్మే పద్ధతిని మార్చుకుని, ఏఐని తమ వ్యాపారంలో ఒక ప్రధాన శక్తిగా మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. వ్యాపార శైలిలో మార్పు అంటే కేవలం కొత్త సాఫ్ట్‌వేర్‌లను వాడటం మాత్రమే కాదు, క్లయింట్లకు ఇచ్చే సేవలలో ఏఐని అంతర్భాగం చేయడం. కంపెనీలు తమ సొంత కృత్రిమ మేధా నమూనాలను అభివృద్ధి చేయాలి. దీనివల్ల క్లయింట్లకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అత్యుత్తమ ఫలితాలను అందించవచ్చు. ఇలా తమను తాము సాఫ్ట్‌వేర్ సేవల సంస్థల నుండి టెక్నాలజీ ఆవిష్కరణ సంస్థలుగా మార్చుకుంటేనే అంతర్జాతీయ మార్కెట్లో పోటీని తట్టుకోగలవు.

**ఉద్యోగ అవకాశాల మార్పు :** ఐటీ రంగంలోకి ప్రవేశించే యువతకు ఒకప్పుడు సాధారణ కోడింగ్ లేదా టెస్టింగ్ నైపుణ్యాలు ఉంటే సరిపోయేది. కానీ ఇప్పుడు అటువంటి ప్రాథమిక స్థాయి పనులన్నీ ఏఐ పరం అవుతున్నాయి. జూనియర్ ఇంజనీర్లు చేసే పనులను ఆంత్రోపిక్ మరియు ఇతర ఏఐ టూల్స్ అత్యంత వేగంగా చేస్తున్నాయి. దీనివల్ల ఎంట్రీ లెవల్ ఉద్యోగాల స్వరూపం పూర్తిగా మారిపోతోంది. కొత్తగా రంగంలోకి వచ్చే యువత కేవలం డిగ్రీలతో సరిపెట్టుకోకుండా, ఏఐపైపట్టు సాధించడం ఇప్పుడు అనివార్యమైంది. ఉద్యోగ అవకాశాలు తగ్గవని, కానీ ఉద్యోగాల స్వభావం మారుతుందని నిపుణులు చెబుతున్నారు. యువత ఇప్పుడు క్రియేటివ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ (సృజనాత్మక సమస్య పరిష్కారం) మరియు ఏఐని ఎలా నడిపించాలో నేర్చుకోవాలి. మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి అధునాతన నైపుణ్యాలు ఉన్న వారికి మాత్రమే భవిష్యత్తులో ఐటీ రంగంలో మంచి ప్యాకేజీలతో కూడిన ఉద్యోగాలు లభిస్తాయి. నైపుణ్యం లేని వారికి ఈ రంగంలో మనుగడ సాగించడం చాలా కష్టమవుతుంది.

**నమ్మకాన్ని నిలబెట్టుకోవడం :** స్టాక్ మార్కెట్‌లో ఐటీ షేర్ల పతనం అనేది భవిష్యత్తుపై మదుపరులకు ఉన్న భయాందోళనలకు సంకేతం. భారతీయ కంపెనీలు ఈ ఏఐ విప్లవాన్ని తట్టుకోగలవా? క్లయింట్లను కాపాడుకోగలవా? అనే అనుమానం పెట్టుబడిదారులలో నెలకొంది. ఈ నమ్మకాన్ని తిరిగి పొందాలంటే, ఐటీ దిగ్గజాలు తమ వ్యూహాలను బహిరంగంగా ప్రకటించాలి. తాము ఏఐ రంగంలో ఎంత పెట్టుబడి పెడుతున్నామో, ఎన్ని కొత్త ప్రాజెక్టులను ఏఐ ద్వారా సాధించామో నిరూపించుకోవాలి.

ప్రస్తుత మార్కెట్ క్షీణత తాత్కాలికమే కావచ్చు, కానీ దీర్ఘకాలికంగా నిలబడాలంటే కంపెనీల పనితీరులో మార్పు కనిపించాలి. ఏ కంపెనీ అయితే ఏఐని వేగంగా స్వీకరించి, తన వ్యాపార నమూనాను మార్చుకుంటుందో, ఆ కంపెనీపై మదుపరులు మళ్ళీ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతారు. ఇన్వెస్టర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ఇప్పుడు సీఈఓల ముందున్న అతిపెద్ద సవాలు.

మొత్తం మీద చెప్పాలంటే, చెప్పాలంటే, భారతీయ ఐటీ రంగంలో ప్రస్తుతం కనిపిస్తున్న ఈ సంక్షోభం కేవలం ఒక పతనం మాత్రమే కాదు, అది ఒక సాంకేతిక పరివర్తనకు సంకేతం. ఆంత్రోపిక్ వంటి ఏఐ సంస్థలు తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు సాంప్రదాయ వ్యాపార నమూనాలను సవాలు చేస్తున్న మాట వాస్తవమే. అయితే, గతంలో ఇంటర్నెట్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వచ్చినప్పుడు కూడా ఇలాంటి ఆందోళనలే వ్యక్తమయ్యాయి, కానీ భారతీయ ఐటీ కంపెనీలు వాటిని అందిపుచ్చుకుని మరింత బలంగా ఎదిగాయి.

ప్రస్తుత ఏఐ విప్లవం కూడా ఒక కొత్త అవకాశాన్ని మోసుకొస్తోంది. కంపెనీలు తమ పాత పద్ధతులను వదిలి, ఏఐ–సెంట్రిక్ వ్యూహాలను వేగంగా అమలు చేస్తే, అవి కేవలం సేవా ప్రదాతలుగానే కాకుండా గ్లోబల్ టెక్నాలజీ లీడర్లుగా అవతరించే అవకాశం ఉంది. నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, ఆవిష్కరణలపై పెట్టుబడులు పెట్టడం మరియు మారుతున్న మార్కెట్ గమనానికి అనుగుణంగా స్పందించడం ద్వారానే భారతీయ ఐటీ రంగం తన పూర్వ వైభవాన్ని చాటుకోగలదు. ఈ అనిశ్చితిని అధిగమించి, ఆధునిక సాంకేతికతను స్వీకరించిన వారే రేపటి మార్కెట్ విజేతలుగా నిలుస్తారు.

# స్టాక్ మార్కెట్ కు ముప్పు తప్పదా!?



-మహమ్మద్ ఆరిఫ్,
7013147990

పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కొందరిని మెప్పించగా.. మరికొందరిని నిరాశపర్చింది. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు దీని ప్రభావం స్టాక్ మార్కెట్ పై కూడా పడింది. 1999 తర్వాత మళ్లీ ఆదివారం నిర్వహించిన 'ఫుల్ సెషన్' నష్టాల్లో ముగిసింది. సెన్సెక్స్ సుమారు 1500 పాయింట్లు, నిఫ్టీ సుమారు 500 పాయింట్లు పడిపోయింది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకొని ముందుకు సాగుతున్నాయి. అయితే ఈ బడ్జెట్ లో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ కు సంబంధించి 'ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్' విభాగంలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇది మదుపర్లకు భద్రతగా కొందరు విశ్లేషిస్తుండగా.. మరికొందరు భవిష్యత్తులో 'మార్కెట్' కు ముప్పు తప్పదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పెరిగిన 'పన్నులు' :** తాజా బడ్జెట్ లో కేంద్రం 'డెరివేటివ్స్ మార్కెట్'కు సంబంధించి పన్నులను భారీగా పెంచింది. స్పెక్యులేషన్ ను తగ్గించే పేరుతో ఎస్ టీటీ (సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్) రేట్లను సవరించింది. ఈక్విటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్ పై ఇప్పటి వరకు ఉన్న 0.02 శాతంగా ఉన్న పన్నును 150 శాతం పెంచుతూ 0.05 శాతానికి పెంచింది. మరీ ముఖ్యంగా రిటైల్ ట్రేడర్లు ఎక్కువగా ఆసక్తి చూపించే ఆప్షన్స్ ట్రేడింగ్ లో.. ప్రీమియం విలువపై ఇప్పటి వరకు విధిస్తున్న 0.10 శాతం ఎస్ టీటీ ను 50 శాతం పెంచుతూ 0.15 శాతానికి చేర్చింది. ఫ్యూచర్స్ ఎక్సర్ సైజ్ చేసేటప్పుడు ఉన్న 0.125 ఎస్టీటీని కూడా 20 శాతం పెంచి 0.15 శాతానికి తీసుకెళ్లింది. ఈ పెంపు ట్రేడర్లలో గందరగోళానికి దారితీసింది. **సర్కారు చెప్పిన 'లక్ష్యాలు' మంచివే అయినా..** ఈ పన్ను పెంపులను 'సామాన్యుల రక్షణ కవచం'గా కొందరు అభివర్ణిస్తున్నారు. గతంలో విడుదలైన నివేదికల ప్రకారం.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ విభాగంలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో 90 శాతం మంది నష్టాల పాలవుతున్నారు. స్టాక్ మార్కెట్ పై పరిజ్ఞానం లేని యువత, వేతన జీవులు.. త్వరగా సంపన్నులవ్వాలనే ఆశతో ఇందులో దిగి.. ఉన్నది పోగొట్టుకుంటున్నారు. పన్నులు పెంచడం ద్వారా వీరి ప్రవేశాన్ని కఠినతరం చేసినట్లవుతుంది. మరోవైపు స్టాక్ మార్కెట్ అనేది సంపద సృష్టికి వేదిక. కానీ క్షణాల్లో లాభ నష్టాలను తేల్చే జూదశాలగా కొందరు మార్చేశారు. అధిక పన్నుల వల్ల స్పెక్యులేషన్ ఆధారంగా జరిగే ట్రేడింగ్ తగ్గి.. పెట్టే పెట్టుబడులు స్థిరమైన ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్ల వైపు మళ్లే అవకాశముంది. చిన్న మొత్తాలతో పెద్ద రిస్క్ తీసుకునే ధోరణిని తగ్గించి.. ప్రజల్లో పొదుపు, సురక్షితమైన పెట్టుబడి అలవాట్లను ప్రోత్సహించడానికి ఈ పన్ను పెంపు దోహదపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మార్కెట్ పై ప్రతికూల ప్రభావం! :** ఈ పన్ను పెంపు వల్ల మార్కెట్ పై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ఆందోళనలు సైతం వ్యక్తమవుతున్నాయి. మార్కెట్ సజావుగా సాగాలంటే కొనుగోలు, అమ్మకం దారుల రద్దీ (లిక్విడిటీ/వాల్యూమ్) ఉండాలి. పన్ను భారం వల్ల ట్రేడర్లు మార్కెట్ నుంచి తప్పుకుంటే ట్రేడింగ్ పరిణామం భారీగా పడిపోతుంది. దీని వల్ల పెద్ద ఇన్వెస్టర్లు తమ షేర్లను అమ్ముకోవాలన్నా, కొనాలన్నా ఇబ్బంది అవుతుంది. ఇది మార్కెట్ పతనానికి దారితీయొచ్చుననే ఆందోళన సైతం ఉన్నది. మ్యూచువల్ ఫండ్స్, బీమా సంస్థలు తమ నష్టాలను తగ్గించుకోవడానికి ఎఫ్ అండ్ ఓ మార్కెట్ ను వాడుకుంటాయి. ఇప్పుడు పన్నుల పెంపుతో ఇది ఖరీదైన వ్యవహారంగా మారుతుంది. పరోక్షంగా ఈ భారం మళ్లీ సామాన్య మదుపర్ల పైనే పడుతుంది. చట్టబద్ధమైన పన్నులు భరించలేక ట్రేడర్లు ప్రభుత్వ నియంత్రణ లేని 'డబ్బా ట్రేడింగ్' లేదా విదేశీ యాప్స్ ద్వారా జరిగే ఫారెక్స్, క్రిప్టో ట్రేడింగ్ వైపు మళ్లే ప్రమాదముంది. అంతేకాకుండా స్టాక్ బ్రోకింగ్ సంస్థలు, ట్రేడింగ్ పై ఆధారపడి జీవిస్తున్న ప్రొఫెషనల్ ట్రేడర్ల ఆదాయంపై ఇది కోలుకోలేని దెబ్బవేస్తుంది. ఫిన్ టెక్ రంగంలో ఉద్యోగాల కోతకు సైతం దారితీయొచ్చు. సామాన్యులను ఆర్థిక నష్టాల నుంచి కాపాడాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినా.. దాని కోసం ఎంచుకున్న మార్గం మార్కెట్ సమతుల్యాను దెబ్బతీయొద్దు. ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను నిశితంగా గమనిస్తూ.. అవసరమైతే భవిష్యత్తులో దిద్దుబాటు చర్యలు చేపడితే బాగుంటుంది.

# రాష్ట్రాలపై జనాభా అసమానతల ప్రభావం

సి.హెచ్.ప్రతాప్
98660 71785

ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారతదేశం నేడు అగ్రస్థానంలో నిలుస్తోంది. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం, భారత జనాభాలో సుమారు 66 శాతం మంది 35 ఏళ్లలోపు వారే కాగా, 15 నుండి 24 ఏళ్ల మధ్య వయస్సు గల యువకులు 25.4 కోట్లకు పైగా ఉన్నారు. దేశ సగటు వయస్సు సుమారు 28 ఏళ్లుగా ఉండటం వల్ల జపాన్ లేదా పశ్చిమ దేశాలతో పోలిస్తే భారతదేశం ఆర్థికంగా ఎంతో అనుకూలమైన స్థితిలో ఉంది. రాబోయే దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు భారతదేశం ఒక కీలకమైన ఇంజిన్‌లా మారడానికి ఈ యువశక్తే ప్రధాన కారణం కానుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జనాభా మార్పులు మాత్రం వేర్వేరుగా ఉన్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ నివేదిక ప్రకారం 2036 నాటికి కేరళ, తమిళనాడు రాష్ట్రాలు వృద్ధాప్య రాష్ట్రాలుగా మారనున్నాయి. ఈ రాష్ట్రాల్లో వృద్ధుల జనాభా 22 శాతం నుండి 20 శాతానికి పైగా ఉండనుంది. మరోవైపు బీహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో పనిచేసే వయస్సు గల జనాభా 2031 తర్వాత కూడా పెరుగుతూనే ఉంటుంది. కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ఈ రెండు పరిస్థితుల మధ్య ఉంటూ అటు వృద్ధిని, ఇటు వృద్ధాప్య ఒత్తిడిని సమతుల్యం చేసుకుంటున్నాయి. పెరుగుతున్న ఈ మార్పుల దృష్ట్యా రిజర్వ్ బ్యాంక్ కొన్ని కీలక సూచనలు చేసింది. వృద్ధాప్య దశకు చేరుకుంటున్న రాష్ట్రాలు తమ రాయితీలను తగ్గించుకోవాలని, తద్వారా పెరుగుతున్న పింఛను ఖర్చులను భరించవచ్చని సలహా ఇచ్చింది. అలాగే యువ జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు విద్య, వైద్యం వంటి రంగాలపై భారీగా పెట్టుబడి పెట్టాలని సూచించింది. ఈ ఆర్థిక సలహాల వెనుక ఉన్న రాజకీయ కోణాలను గమనించడం ఎంతో ముఖ్యం. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు రెండు రకాలుగా నష్టపోతున్నాయి. జనాభా ప్రాతిపదికన కేంద్ర పన్నుల పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ ప్రాధాన్యత లభించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నిధుల వాటా తగ్గుతోంది. అలాగే భవిష్యత్తులో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో జనాభా తక్కువగా ఉండటం వల్ల పార్లమెంటులో ఈ రాష్ట్రాల ప్రాతినిధ్యం కూడా తగ్గే ప్రమాదం ఉంది. జనాభా నియంత్రణ పాటించినందుకు ప్రశంసలు అందాల్సింది పోయి, ఆర్థికంగా మరియు రాజకీయంగా నష్టపోవడం సమాఖ్య వ్యవస్థలో అసమానతలకు దారితీస్తోంది. యువ జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు అభివృద్ధి చెందడానికి మంచి అవకాశం ఉన్నప్పటికీ, అక్కడ విద్యా రంగంపై చేస్తున్న ఖర్చు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. కేవలం యువత సంఖ్య ఎక్కువగా ఉంటే సరిపోదు, వారికి సరైన నైపుణ్యాలు మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం పెద్ద సవాలుగా మారింది. ప్రస్తుతం పరిశ్రమలలో యంత్రాల వాడకం మరియు కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత పెరుగుతోంది. ఇటువంటి సమయంలో శ్రమశక్తి ఎక్కువగా అవసరమయ్యే రంగాలను ప్రోత్సహించాలన్న రిజర్వ్ బ్యాంక్ సూచన ఎంతవరకు ఫలిస్తుందో చెప్పలేము. ఈ యువ రాష్ట్రాలు సంపన్నంగా మారకముందే వృద్ధాప్య దశకు చేరుకునే ప్రమాదం పొంచి ఉంది. విద్యావంతులైన యువత లేని పక్షంలో ఆ జనాభా దేశానికి అదనపు భారంగా మారే అవకాశం ఉంది. వృద్ధాప్య భారాన్ని మోస్తున్న రాష్ట్రాలకు పింఛన్లు మరియు ఆరోగ్య సంరక్షణ ఖర్చులు మోయలేని భారంగా మారుతున్నాయి. వృద్ధుల సంరక్షణ కోసం సామాజిక భద్రతా పథకాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అదే సమయంలో యువ రాష్ట్రాలు కేవలం జనాభా సంఖ్యపై ఆధారపడకుండా నాణ్యమైన విద్య మరియు సాంకేతిక నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెట్టాలి. అప్పుడే వారు ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఉపాధి పొందగలరు. కేరళ వంటి రాష్ట్రాల్లో వృద్ధుల సంఖ్య పెరగడం వల్ల అక్కడి ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని తగ్గించడానికి కొత్త ఆదాయ మార్గాలను వెతుక్కోవాలి. లేనిపక్షంలో సామాజిక సంక్షేమ పథకాల అమలు కష్టతరమవుతుంది. భారతదేశం ఎదుర్కొంటున్న ఈ అసమాన జనాభా మార్పులను ఎదుర్కోవాలంటే కేవలం ఆర్థిక సూత్రాలు మాత్రమే సరిపోవు. రాష్ట్రాల మధ్య నిధుల పంపిణీలో న్యాయమైన పద్ధతులను అనుసరించాలి. వృద్ధాప్య జనాభా పెరిగే రాష్ట్రాలకు అవసరమైన అదనపు ఆర్థిక మద్దతును అందించాలి. అలాగే యువ రాష్ట్రాల్లోని ప్రజలను ఉత్పాదక శక్తులుగా మార్చడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. సమయం మించిపోకముందే సరైన నిర్ణయాలు తీసుకోకపోతే జనాభా భారంగా మారి ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు మరింత భారానికి గురికాకుండా మరియు వెనుకబడిన రాష్ట్రాలు సకాలంలో వృద్ధి చెందేలా సమగ్ర విధానాలను రూపొందించాలి. అప్పుడే దేశం అన్ని రంగాల్లో సుస్థిరమైన అభివృద్ధిని సాధించగలదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




# మోడీపై దాడికి ప్లాన్!

- ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు విపక్షం పథక రచన
- ప్రశ్నోత్తరాల సమయంలో వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టిప విపక్ష సభ్యులు
- ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానానికి దిగువసభ ఆమోదం
- 2004 తర్వాత ఇదే మొదటిసారి కావటం గమనార్హం
- సభకు రావొద్దని ప్రధానికి సలహా ఇచ్చిన స్పీకర్


PTI

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ ఆసక్తికర సంఘటన జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి లోక్‌సభ గురువారం ఆమోదించింది. సాధారంగా ఈ తీర్మానంపై ప్రధాని ముగింపు ఉపన్యాసం ఇస్తారు. కానీ, ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే ఆ తీర్మానాన్ని ఆమోదించడం గమనార్హం. ప్రధాని ప్రసంగం లేకుండా ఈ తీర్మానం ఆమోదించడం 2004 తర్వాత ఇదే మొదటిసారి.లోక్‌సభలో ప్రధాని మోదీపై దాడి చేయడానికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లాన్ చేసారని లోక్సభ వర్గాలు తెలిపాయి. ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు పథక రచన చేసినట్లు తెలిసినట్లు వెల్లడించాయి. ఈ క్రమంలో భద్రతా కారణాల దృష్ట్యా స్పీకర్ ఓం బిర్లా సభను అర్ధాంతరంగా వాయిదా వేశారు. ఫలితంగా, దశాబ్దాల సంప్రదాయానికి భిన్నంగా, ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది.

**స్పందించిన స్పీకర్ :** ఈ అంశంపై స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. "రాజకీయ విభేదాలను స్పీకర్ స్థానం వరకు తీసుకురావడం ఈ సభ సంప్రదాయం కాదు. నిన్న కొంతమంది ఎంపీలు సభలో ప్రవర్తించిన తీరు హేయమైనది. ప్రధాని ప్రసంగం సమయంలో గొడవ చేయాలని కాంగ్రెస్ ఎంపీలు ప్లాన్ చేశారు. వారు ప్రధాని కుర్చీని చుట్టుముట్టారు. ఆ సమయంలో ప్రధాని సభకు వస్తే పరిస్థితి అదుపుతప్పుతుందని భావించాను. అందుకే ఆయనకు సలహా ఇచ్చి సభకు రావొద్దని చెప్పాను. ఇది పార్లమెంట్ చరిత్రలోనే మాయని మచ్చ" అని స్పీకర్ పేర్కొన్నారు.

**అసలేం జరిగింది?** వాస్తవానికి బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రధాని మోదీ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించాల్సి ఉంది. కానీ, విపక్ష ఆందోళనల నేపథ్యంలో మోదీ మాట్లాడకుండానే సభ వాయిదా పడింది. లోక్‌సభలో బుధవారం ఉదయం 11గంటలకు సభ సమావేశం కాగానే స్పీకర్ ఓంబిర్లా ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టగా విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంసహా వివిధ అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ మధ్యాహ్నం 12గంటల వరకు సభను వాయిదావేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమైనా ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. విపక్ష సభ్యుల నినాదాల మధ్యనే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఓ ప్రకటన చేశారు.

అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా పడింది. ఆ తర్వాత తిరిగి సమావేశం కాగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. దీంతో ప్యానల్ స్పీకర్ టి.కృష్ణప్రసాద్ సాయంత్రం 5 గంటల వరకు వాయిదావేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమైనా విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించటంతో ప్యానల్ స్పీకర్ సభను రేపటికి వాయిదావేశారు. ఫలితంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ప్రధాని నరేంద్రమోదీ సమాధానం చెప్పలేకపోయారు.

**మహిళా ఎంపీలే అస్త్రంగా? :** లోక్‌సభ వర్గాలు వెల్లడించిన విషయాలు విస్తుగొలుపుతున్నాయి. "సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పక్కా ప్లాన్ చేసింది. ఇందుకోసం మహిళా ఎంపీలను ముందుంచినట్లు సమాచారం. వారు బ్యానర్లతో మోదీ స్థానం వద్దకు వెళ్లి ఆయన్ను చుట్టుముట్టాలని చూశారు. ప్రసంగించేందుకు మోదీ అందుబాటులోనే ఉన్నప్పటికీ, ఈ కుట్ర గురించి సమాచారం రావడంతో స్పీకర్ అప్రమత్తమయ్యారు. వెంటనే సభను వాయిదా వేయాలని నిర్ణయించారు" అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. నిన్న అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష మహిళా ఎంపీలు ప్రధాని సీటు దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే.

**2004 తర్వాత ఇదే తొలిసారి :** సాధారణంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని సమాధానం ఇస్తారు. కానీ ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానాన్ని ఆమోదించారు. ఇలా జరగడం 2004 తర్వాత ఇదే తొలిసారి. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా విపక్షాల ఆందోళన వల్ల మాట్లాడలేకపోయారు. అప్పుడు విపక్షంలో ఉన్న బీజేపీ అడ్డుకోగా, మన్మోహన్ సింగ్ ప్రసంగించకుండానే ఓటింగ్‌ను కోరారు. ఇప్పుడు రాజ్యాంగ నిపుణుడు పి.డి.టి. ఆచారి కూడా దీనిని "అనూహ్య పరిణామం"గా అభివర్ణించారు.

**సభలో నిరసనలు** గురువారం సభ ప్రారంభం నుంచే గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లారు. ప్రధాని మోదీ ఫొటోతో ఉన్న పోస్టర్లను ప్రదర్శించారు. వాటిపై 'నరేంద్ర-సరండర్' అనే నినాదాలు రాసి ఉన్నాయి. ఇండియా కూటమి ఎంపీలంతా ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరో అంశాన్ని లేవనెత్తారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవణె రాసిన పుస్తకం గురించి రాహుల్ ప్రస్తావించారు. లద్దాఖ్ సరిహద్దు ఘర్షణల విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ స్పీకర్ అనుమతించకపోవడంతో ఆందోళన తీవ్రమైంది.

## నైజీరియాలో ఘోరం.. 200 మంది ఊచకోత..!



న్యూఢిల్లీ : నైజీరియా )లో సాయుధమూక నరమేధం సృష్టించింది. రెండు గ్రామాల్లోని ప్రజలపై దాడులు చేసి.. 200 మందిని అతి దారుణంగా చంపేశారు. పలు ఇళ్లు, దుకాణాలను కూడా తగలబెట్టారు. క్వారా రాష్ట్రంలోని వోరో, నూక అనే రెండు గ్రామాల్లో ఈ దాడులు జరిగాయి. వోరో స్థానిక నాయకుడు సైదు బాబాఅహ్మద్ మాట్లాడుతూ.. ప్రజలను చుట్టుముట్టి, వారి చేతులను వెనక్కి కట్టి ఆ తర్వాత కాల్చి చంపేశారని తెలిపారు. దాడి సమయంలో కొంతమంది ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారని.. ప్రస్తుతం వారి ఆచూకీ తెలియడం లేదని వెల్లడించారు. తాజా ఘటనకు సంబంధించి స్థానిక మీడియాలో వీడియోలు ప్రసారమయ్యాయి. అందులో వీధుల్లో పెద్దఎత్తున మృతదేహాలు పడి ఉన్నట్లు కన్పించాయి. ఈ దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అమ్నెస్టి ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంఘం ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. దుండగులు దాదాపు ఐదు నెలల నుంచి గ్రామస్థులకు హెచ్చరిక లేఖలు పంపుతున్నారని.. అయినా భద్రతా పరమైన చర్యలు తీసుకోలేదని మండిపడింది. ఇటీవల నైజీరియా సైన్యం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఆపరేషన్లు నిర్వహించి 150 మందిని మట్టుబెట్టింది. ఈ సైనిక చర్యకు ప్రతిస్పందనగానే తాజా దాడులు జరిగాయని క్వారా గవర్నర్ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. దీన్ని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఇదిలాఉండగా.. కాట్సినా రాష్ట్రంలో కూడా దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక పోలీసులు తెలిపారు.

# హస్తం పార్టీకి నో విజన్, నో ప్లాన్, నో ఐడియా..

- వికసిత్ భారత్ లక్ష్యంగా 9 దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు
- కాంగ్రెస్ రైతుల్ని మోసం చేసింది..
- చిన్నాకారు రైతుల గురించి పట్టని పార్టీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు
- దేశ అ?త్యున్నత పదవిని విపక్షాలు అవమానించిన విపక్షాలు
- రాజ్యసభలో ప్రధాని మోడీ ఫైరీ స్పీచ్..

న్యూఢిల్లీః బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాల వాకౌట్ చేశాయి. మరోవైపు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ప్రధాని మోదీ సెటైరికల్ కామెంట్స్ చేశారు. మీరు కూర్చునే నినాదాలు చేయొచ్చు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. భారత ఆర్థిక వ్యవస్థ, ఇటీవల పలు దేశాలతో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్స్ గురించి సభకు వివరించారు. ప్రతిపక్షాల నిరసనల మధ్య సభలో ప్రధాని ప్రసంగించారు. ఆయన ప్రసంగానికి నిరసనగా విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ఆర్థిక వ్యవస్థపై విపక్షాలకు అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పాలనలో బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని చెప్పారు. రాజ్యసభలో చర్చ జరిగే సమయంలో విపక్షాలు హుందాగా ఉండాలని, కానీ వారు అనుచితంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 9 దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని ప్రధాని వెల్లడించారు.

మరోవైపు.. ..?'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కాదు. దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు. కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఒక విజన్ లేదు. ఎన్డీయే హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. మా హయాంలో అనేక సంస్కరణలు చేపట్టాం. భారత్ తొమ్మిది దేశాల్లో ట్రేడ్ డీల్ చేసుకుంది. అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొవడానికి దేశం సిద్ధంగా ఉంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇటీవలి కాలంలో దేశం శరవేగంగా పురోభివృద్ధి సాధిస్తోంది. అన్ని వర్గాల్లో మార్పు కనిపిస్తోంది. 27 దేశాలు, ఈయూతో అనేక ఒప్పందాలు చేసుకున్నాం' అని చెప్పుకొచ్చారు.

ముఖ్యంగా కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో ఒప్పందాల గురించి మాట్లాడితే, ప్రజలకు బోఫోర్స్ గురించి ప్రస్తావించే వారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఆలోచనలు లేవు, విజన్ లేదు, ప్రణాళిక లేదు, వారు చేసిన గందరగోళాన్ని చక్కదిద్దడానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రధాని అన్నారు. యూపీఏ హయాంలో భారత్ 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని, ఇప్పుడు నాలుగో స్థానంలో ఉందని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు.కాంగ్రెస్ హయాంలో పీఎస్‌యూలకు తాళాలు వేయాల్సిన పరిస్తితి వచ్చింది. దేశంలో రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో ఉన్న సన్న, చిన్నాకారు రైతుల గురించి ఆ పార్టీ ఎప్పుడూ ఆలోచించలేదని, బీజేపీ మాత్రం కిసాన్ సమ్మాన్ నిధిని ఇస్తూ రైతులకు ఆసరాగా నిలుస్తోందని చెప్పారు.కాంగ్రెస్ హయాంలో వారు జేబులు నింపుకోవడానికి మాత్రమే సరిపోయిందని ఆరో?పించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని ప్రధాని అన్నారు. ప్రపంచంలో భారత పరపతి పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదని, వికసిత్ భారత్ లక్ష్యంగా భారత్ సాగుతోందన్నారు. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోందని, భారత్‌లో మాత్రం యువత జనాభా అధికంగా ఉందని చెప్పారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదని మోదీ అన్నారు . రాష్ట్రపతిని విపక్షాలు దారుణంగా అవమానించారు. దేశ



అ?త్యున్నత పదవిని విపక్షాలు అవమానించాయి. దేశ అత్యున్నత పదవిని, రాజ్యాంగాన్ని, ఆదివాసీలను అవమానించారు. లోక్‌సభలో విపక్షాల ప్రవర్తన నన్నెంతో బాధపెట్టింది. స్పీకర్ కుర్చీలో కూర్చున్న దళితులను విపక్షాలు అవమానించాయి. అసోం ప్రజలు ఈ అవమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేరు. కాంగ్రెస్ యువరాజు ఓ ఎంపీని ద్రోహి అన్నారు. అతనికి గర్వం తలకెక్కింది. కాంగ్రెస్ నుంచి ఎంతో మంది పార్టీని వీడారు. బిట్టు సిక్కు కావడంతో అతడిని అవమానించారు. సిక్కుల పట్ల ఎంత ద్వేషం ఉందో వారి మాటల్లో కనిపించింది అని మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాని ప్రసంగిస్తుండగా విపక్ష సభ్యుల నినాదాలు చేశారు. దేశంలో నియంతృత్వం నడవదని, విపక్ష నేతను మాట్లాడనివ్వాలంటూ విపక్ష సభ్యుల నినాదాలు చేశారు. ఇలా విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ప్రధాని మోదీ ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ క్రమంలోనే ఖర్గే తన వయసు రీత్యా కూర్చుని నిరసన తెలిపితే బాగుంటుందని మోదీ అభిప్రాయపడ్డారు.

## అక్రమ వలసదారుల్ని తృణమూల్ రక్షిస్తోంది..

### వారి కోసం కోర్టులకు వెళ్తోంది.. మమతా బెనర్జీపై మోడీ ధ్వజం..



న్యూఢిల్లీ : ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రక్షాళన కార్యక్రమం "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ "పై పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. అయితే, ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోడీ రాజ్యసభలో లేవనెత్తారు. రాష్ట్రతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడుతూ.. మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. అక్రమ వలసదారుల్ని రక్షించడానికి తృణమూల్ కాంగ్రెస్ కోర్టుకు వెళ్తోందని అన్నారు. మమతా బెనర్జీ పేరును నేరుగా ప్రస్తావించకుండా ఆయన విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్న భారత ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ూ×=కి వ్యతిరేకంగా వాదనలు వినిపించారు. దేశ యువత కోసం ఉద్దేశించిన అవకాశాలను అక్రమ వలసదారులు దొంగిలిస్న్?న్నారని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. టీఎంసీ కేవలం అధికారం గురించి మాత్రమే ఆలోచిస్తుందని, ప్రజల గురించి కాదని అన్నారు. ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాలు కూడా అక్రమ వలసదారుల్ని తమ భూభాగాల నుంచి బహిష్కరిస్తున్నాయని, కానీ మన దేశంలో కొన్ని గ్రూపులు ఉద్దేశపూర్వకంగా అక్రమ వలసదారుల్ని రక్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అక్రమ వలసదారుల గురించి మాట్లాడే నేతల్ని దేశ యువత ఎలా అంగీకరించగలదని ప్రశ్నించారు. చొరబాటుదారులు వారి ఉద్యోగాలు, జీవనోపాధిని లాక్కుంటున్నారని, గిరిజనుల భూమిని లాక్కుంటున్నారని, మన కుమారులు-కుమార్తెలక భద్రత, భవిష్యత్తుకు ముప్పు సృష్టిస్తున్నారని అన్నారు. తృణమూల్ దాని మిత్రపక్షాలు అవినీతికి పాల్పడ్డాయని ఆరోపించారు. "కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, లేదా వామపక్షాలు అయినా, వారు దశాబ్దాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారని వారంతా తమ జేబులు నింపుకోవడానికి మాత్రమే పనిచేశారని ఆరోపించారు.

# భారత్, అమెరికా ట్రేడ్ డీల్‌పై వచ్చేవారం సంతకాలు

- తొలి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం సిద్ధమైందని పీయూశ్ గోయల్ ప్రకటన

4, 5 రోజుల్లో జాయింట్ స్టేట్‌మెంట్- మార్చి మధ్యలో లీగల్ అగ్రిమెంట్



న్యూఢిల్లీ : భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన సంయుక్త ప్రకటనపై మరో నాలుగైదు రోజుల్లో సంతకాలు జరిగే అవకాశముందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్? గోయల్ వెల్లడించారు. ఆ ప్రకటన ద్వారా ఇరుదేశాల మధ్య వాణిజ్య సహకారానికి స్పష్టమైన దిశా నిర్దేశం కలుగుతుందని తెలిపారు. ఈ మేరకు దిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.

సంయుక్త ప్రకటన తర్వాత అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అనుకూలంగా టారిఫ్‌లను తగ్గిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేయనున్నట్లు పీయూశ్ గోయల్ చెప్పారు. ప్రస్తుతం భారతీయ వస్తువులపై 25 శాతం పరస్పర సుంకం అమలులో ఉంది. అదనంగా రష్యా క్రూడ్ ఆయిల్ కొనుగోళ్ల కారణంగా మరో 25 శాతం అదనపు సుంకం విధిస్తున్నారు. అయితే ఈ సుంకాలను తగ్గించి 18 శాతానికి తీసుకురావాలని అమెరికా నిర్ణయించే అవకాశం ఉందని తెలిపారు. ఇది అమల్లోకి వస్తే భారత ఎగుమతిదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశంగా మారనుంది. ముఖ్యంగా టెక్స్?టైల్స్, ఫార్మా, ఇంజినీరింగ్ గూడ్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు గణనీయమైన లాభం చేకూరే అవకాశముంది.

**లీగల్ అగ్రిమెంట్? అమల్లోకి వచ్చిన తర్వాతే! :** జాయింట్ స్టేట్‌మెంట్ తర్వాత పూర్తి స్థాయి లీగల్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేయాల్సి ఉంటుందని పీయూశ్ గోయల్ స్పష్టం చేశారు. మార్చి మధ్య నాటికి ఆ ఒప్పందం కుదిరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లీగల్ అగ్రిమెంట్? అమల్లోకి వచ్చిన తర్వాతే భారత్ తన ఎంఎఫ్?ఎన్? టారిఫ్‌లు తగ్గించగలదని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వివరించారు. అమెరికా సుంకాలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా మారుతాయని, భారత్‌లో మాత్రం చట్టపరమైన ప్రక్రియ తర్వాతే అమలులోకి వస్తాయని తెలిపారు. పూర్తిగా వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందమే ఈ ఒప్పందంలో పెట్టుబడులకు సంబంధించిన ఎలాంటి కట్టుబాట్లు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది పూర్తిగా వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందమేనని పీయూశ్ గోయల్ పేర్కొన్నారు. అలాగే, కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ కూడా సుంకాలు తగ్గించనున్నట్లు తెలిపారు. ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పరపూరకంగా ఉన్నాయని చెప్పారు. ట్రేడ్ డీల్ వల్ల ఇరువైపులా లాభాలే ఉంటాయని అన్నారు.

**వ్యవసాయం, డైరీ రంగాల ప్రయోజనాలను కాపాడేలా! :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 ఫిబ్రవరిలో అమెరికా పర్యటన తర్వాత ఒప్పందంపై చర్చలు వేగం పుంజుకున్నాయి. ఇటీవల మోదీ- డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో కూడా ఒప్పందంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. చర్చల సందర్భంగా భారత్ తన సున్నిత రంగాలకు రక్షణ కల్పించిందని పీయూశ్ గోయల్ తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయం, డైరీ రంగాల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పంద నిబంధనలు రూపొందించామని చెప్పారు. అదే సమయంలో అమెరికాకు ప్రాధాన్యమైన రంగాల విషయంలోనూ పరస్పర అంగీకారంతో ముందుకు సాగామని వెల్లడించారు. ఈ ఒప్పందంతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని భారీగా పెంచాలన్న లక్ష్యాన్ని ఇరుదేశాలు పెట్టుకున్నాయి. ప్రస్తుతం 191 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించాయి. అదేవిధంగా, అమెరికా విమానాలు, ఇంజిన్లు వంటి రంగాల్లో భారత్ నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు వెళ్లనున్నాయని పీయూశ్? గోయల్ తెలిపారు. ఇవే ఒక్కటే 100 బిలియన్ డాలర్లను దాటే అవకాశముందని చెప్పారు.

ట్రేడ్ డీల్ వల్ల ఎంఎస్ఎంఈలు, రైతులు, మత్స్యకారులు, యువత, తయారీ రంగానికి కొత్త అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక వసతులు, పెట్రోకెమికల్ రంగాలు ప్రత్యేకంగా లాభపడతాయని అధికారులు చెబుతున్నారు. మొత్తానికి, త్వరలో వెలువడే సంయుక్త ప్రకటనతో భారత్- అమెరికా వాణిజ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. ఒప్పందం అమల్లోకి వస్తే ఎగుమతులకు ఊతమివ్వడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరే అవకాశం ఉంది.

## ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్ స్పందన

### పశ్చాత్తాపం వ్యక్తంచేస్తున్నానని వెల్లడి



వాషింగ్టన్ : ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఆ వ్యవహారంలో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ (దీఅశ్రీశ్రీ +ఫ్వం)కు సంబంధించిన పలు విషయాలు వెల్లడయ్యాయి. దీనిపై తాజాగా గేట్స్ స్పందిం చారు. అతడితో ఉన్న ప్రతీ క్షణానికి చింతిస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆస్ట్రేలి యా మీడియా సంస్థతో మాట్లాడారు. "ఎప్‌స్టీన్ కోసం కేటాయించిన ప్రతీ క్షణానికి ఇప్పుడు నేను చింతిస్తున్నాను. అందుకు క్షమాపణలు కోరుతున్నాను. అయితే ఆ ఈ-మెయిల్‌లో ఉన్నది నిజం కాదు. అప్పుడు అతడి ఆలోచన ఏంటో నాకు తెలియదు. ఏదోఒక రూపంలో అతడు నన్ను టార్గెట్ చేయాలని ప్రయత్నించాడా..?" అని వ్యాఖ్యలు చేశారు. ఆ సెక్స్ కుంభకోణం దర్యాప్తునకు సంబంధించి 30 లక్షల పేజీల ను అమెరికా న్యాయశాఖ ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో గేట్స్‌కు సంబంధించిన ఓ విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన రష్యన్ మహిళలతో లైంగిక సంబంధాలు నెరిపాడని.. అందువల్లే ఆయన సుఖవ్యాధుల బారినపడ్డారని ఎప్‌స్టీన్ ఆరోపణలు చేశాడు.

**ఎప్‌స్టీన్ ఫైల్స్ వల్లే బిల్‌గేట్స్‌తో బంధం ముగిసింది: మిలిందా** 2013లో తనకి తాను రాసుకున్న ఈ-మెయిల్‌లో అతడు ఈ విషయాలు ప్రస్తావించాడు. ఆ విషయం బయటపడకుండా ఉండేందుకు ఆయన మిలిందా (గేట్స్ మాజీ భార్య) కు రహస్యంగా ఇచ్చేందుకు యాంటీబయాటిక్స్‌ను అడిగారని రాసుకొచ్చాడు. ఆ పరిణామాల తర్వాత తనతో ఉన్న ఆరేళ్ల స్నేహాన్ని గేట్స్ తెంచుకున్నాడని ఎప్‌స్టీన్ వెల్లడించాడు. అయితే ఈ-మెయిల్‌లోని అంశాలను గేట్స్ బృందం ఖండించింది. ఇదిలాఉంటే.. ఈ ఫైళ్ల విడుదల తర్వాత మిలిందా స్పందించిన సంగతి తెలిసిందే. "నా వివాహంలో ఎంతో బాధించే కొన్ని విషయాలు ఉన్నాయి. ఇప్పుడు బయటకు వచ్చిన వాటిపై సమాధానం ఇవ్వాల్సింది బిల్‌గేట్స్.. నేను కాదు. బాధిత మహిళలకు న్యాయం లభిస్తుందని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల వివాహ బంధానికి స్వస్తి పలుకుతూ బిల్‌గేట్స్ - మిలిందా (దీఅశ్రీశ్రీ డ వీవశ్రీఱఅఖ +ఫ్వం) దంపతులు 2021లో విడాకులు తీసుకున్నారు. ఎప్‌స్టీన్‌తో గేట్స్‌కు సంబంధాలు ఉండడం నచ్చని మిలిందా ఆయన నుంచి విడాకులు తీసుకున్నారని అప్పట్లో వార్తలు వచ్చాయి.

# అమెరికా 'ఫోర్జ్'కు భారత్ మద్దతు

- మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ సంభాషణ తర్వాతే ట్రేడ్ డీల్
- - కొన్ని దేశాల అదుపులోనే రేర్ ఎర్త్ మినరల్స్ ఉండటం రిస్క్
- భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

- అందుకే అమెరికా ఫోర్జ్‌కు మద్దతు- భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

న్యూఢిల్లీ : అరుదైన ఖనిజ నిక్షేపాలకు సంబంధించి అమెరికా ప్రారంభించిన 'ఫోరమ్ ఆన్ రిసోర్స్, జియో స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్' (ఫోర్జ్)కు భారత మద్దతు ఉంటుందని విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ వెల్లడించారు. ఇటీవలే ఖరారైన భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందానికి ప్రస్తుతం ఇరుపక్షాలు తుది మెరుగులు దిద్దుతున్నాయని ఆయన తెలిపారు.

'2026- క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్' పేరుతో వాషింగ్టన్ డీసీలో అమెరికా విదేశాంగ శాఖ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు ఎస్ జై శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో ఆయన భేటీ అయ్యారు. ద్వైపాక్షిక అంశాలు, వాణిజ్య, ఇంధన ఒప్పందాలు, ఇండో పసిఫిక్ పరిస్థితులు, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, గాజా సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై వారు చర్చించారు.

**మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ తర్వాతే ట్రేడ్ డీల్**

భారత ప్రధాని మోదీ, అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ఫోన్ కాల్‌లో మాట్లాడుకున్నారని, ఆ తర్వాతే ఇరుదేశాల ట్రేడ్ డీల్‌పై ప్రకటనలు వెలువడ్డాయని విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ చెప్పారు. ట్రేడ్ డీల్‌పై జరిగిన చర్చల వివరాల ప్రకారం ప్రస్తుతం ఒప్పందం రూపకల్పన ప్రక్రియ జరుగుతోందన్నారు. వాస్తవానికి ఆ అంశం తన పరిధిలోకి రాదని, దాన్ని భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చూస్తారన్నారు. భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం ఎలా జరిగింది, ఏమిటనే వివరాలను పీయూష్ గోయల్ క్లియర్‌గా చెప్పగలరని ఆయన పేర్కొన్నారు. ఎందుకంటే అమెరికా ప్రతినిధులతో జరిగిన చర్చల్లో పీయూష్ గోయల్ నేరుగా పాల్గొన్నారని జైశంకర్ తెలిపారు. త్వరలోనే ఈ ట్రేడ్ డీల్‌పై ఇరుదేశాలు అధికారిక ప్రకటనలు విడుదల చేసే అవకాశం ఉందన్నారు.

**ఫోర్జ్ కార్యక్రమానికి భారత్ మద్దతు**

"భారత్, అమెరికా ద్వైపాక్షిక సహకారంపై నేను, మార్కో రూబియో చర్చించాం. ఇండో పసిఫిక్ పరిస్థితులు, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, గాజా సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపైనా మాట్లాడుకున్నాం. ఈ ఏడాది అమెరికా, భారత్ పరస్పరం ఏమేం ఆశిస్తున్నాయి అనే దానిపైనా డిస్కస్ చేశాం. నేను ప్రత్యేకించి '2026- క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్' సదస్సుకు హాజరయ్యేందుకు వాషింగ్టన్ డీసీకి వచ్చాను. దాదాపు 50 దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. అరుదైన ఖనిజ నిక్షేపాలపై ఇక్కడ చాలా ఫలవంతమైన, అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయి. అన్ని ప్రపంచ దేశాలకు అరుదైన ఖనిజ నిక్షేపాల లభ్యత ఉండేలా చూసేందుకు బుధవారం (ఫిబ్రవరి 4న) అమెరికా ప్రారంభించిన ఫోర్జ్ కార్యక్రమానికి భారత్ మద్దతు ఉంటుంది" అని '2026- క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్' సదస్సులో జై శంకర్ పేర్కొన్నారు.

**కొన్ని దేశాల అదుపులోనే రేర్ ఎర్త్ మినరల్స్**

ఈ సదస్సుకు ముందు మీడియాతో మాట్లాడుతూ అరుదైన ఖనిజ నిక్షేపాలపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కీలకమైన నిక్షేపాల సప్లై వ్యవస్థలు కొన్ని దేశాల అదుపులోనే ఉండటం ఆందోళనకర అంశమని ఆయన పేర్కొన్నారు. ఈ ముప్పును తగ్గించేందుకు ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాలన్నారు. ఈ రిస్కును



తగ్గించేందుకు అమెరికా ప్రారంభించిన 'ఫోరమ్ ఆన్ రిసోర్స్, జియో స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్' (ఫోర్జ్)కు భారత్ సహకారాన్ని అందిస్తుందని వెల్లడించారు.

**అమెరికా ఆర్థిక మంత్రితోనూ జైశంకర్ భేటీ**

ఇక అమెరికా పర్యటన వివరాలతో భారత విదేశాంగ మంత్రి జై శంకర్ ఒక ట్వీట్ కూడా చేశారు. అన్ని దేశాలకూ అరుదైన ఖనిజ నిక్షేపాల లభ్యత ఉండేలా చేసేందుకు ప్రపంచ దేశాలన్నీ సహకరించుకోవాలన్నారు. ఈ దిశగా ఇటీవలే 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్'ను, 'రేర్ ఎర్త్ కారిడార్స్'ను భారత ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్‌తోనూ తాను సమావేశం అయ్యానని తెలిపారు. మొత్తం మీద తన రెండు రోజుల అమెరికా పర్యటన అర్థవంతంగా, ఫలవంతంగా జరిగిందన్నారు.

## బొగ్గుగనిలో పేలుడు..

### 10 మంది కూలీల మృతి

జైంతియా: మేఘాలయలో బొగ్గుగనిలో గురువారం భారీ ప్రమాదం జరిగింది. అందులో పేలుడు సంభవించడంతో 10 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారు. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది పోలీసులు వెల్లడించిన కథనాల ప్రకారం..గనిలో బొగ్గు తవ్వకాలు చేపడుతోన్న సమయంలో ఈ పేలుడు జరిగింది. దాంతో కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో ఎక్కువమంది అస్సాంకు చెందినవారిగా తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అయితే పేలుడుకు గల కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది.మేఘాలయలో ర్యాట్‌హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలను 2014లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధించింది. సమాంతరంగా సన్నని గుంతలు తవ్వుతూ బొగ్గును బయటకు తీసే పద్ధతినే ర్యాట్ హోల్ మైనింగ్‌గా వ్యవహరిస్తారు. ఇలా నేలలో ఇరుకైన గుంతలను తవ్వడాన్నే ర్యాట్ హోల్‌గా పేర్కొంటారు. సుమారు నాలుగు అడుగుల వెడల్పుతో మాత్రమే ఉంటుంది. కేవలం ఒక్క మనిషి మాత్రమే వెళ్లగలడు.




# తిరుమల లడ్డూ విషయంలో వైసీపీది మహాపాపం

● శ్రీవారి పవిత్రత దెబ్బతీసేందుకే కుట్ర ● కల్తీ నెయ్యి సరఫరాపై 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు ● భగవంతుడు అంటే లెక్క లేదు...హిందూమతం పట్ల విశ్వాసం లేదు ● ఈ వ్యవహారాన్ని వదిలి పెట్టం..దోషులపై చర్యలు తీసుకుంటాం ● కల్తీ వ్యవహారంలో తప్పును అంగీకరించకపోగా క్లీన్ చిట్ అంటూ తప్పుడు ప్రచారం ● కరడు గట్టిన నేరస్తులే అసత్యాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తారు ● ఎన్డీఏ కూటమి హిందువుల సెంటిమెంట్ను పరిరక్షిస్తుంది ● కూటమి తరపున ప్రజలకు వాస్తవాలు వివరిస్తాం ● -మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంతో డబ్బు దోచుకోవడంతో పాటు శ్రీవారి పవిత్రత దెబ్బతీయాలనేదే అసలైన కుట్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భగవంతుడు అంటే లెక్క లేదు... హిందూమతం అంటే విశ్వాసం లేదని, కల్తీ నెయ్యి వ్యవహారంలో దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. తిరుమల లడ్డూ విషయంలో గత పాలకులు మహా పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రులు లోకేష్, సత్యకుమార్, పార్థసారధి, ఆనం రామనారాయణరెడ్డి, కేశవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భేటీ అనంతరం ఉమ్మడిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారం ప్రజలు, భక్తుల మనోభావాలకు సంబంధించింది. గత పాలనలో శ్రీవారి ప్రసాదం విషయంలో అపచారం చోటు చేసుకుంది. ఏడు కొండలవాడికి రెండు కొండలు చాలు అని నాడు అన్నారు. గత పాలనలో తిరుమల విషయంలో ఘోర అపచారానికి పాల్పడ్డారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. 2022లో సీఎఫ్టీఆర్ఐ చాలా స్పష్టంగా కల్తీ జరుగుతోందని చెప్పినా పట్టించుకోకుండా యథేచ్ఛగా కొనసాగించారు. లక్షల మంది భక్తులకు అదే కల్తీ నెయ్యిని వాడిన లడ్డూను ప్రసాదంగా ఇచ్చి గత పాలకులు మహా పాపానికి పాల్పడ్డారు. గత ఐదేళ్లలో లడ్డూ ప్రసాదం తినాలంటేనే భక్తులు భయపడిన పరిస్థితి. మానసికంగా ఇబ్బందులు పడ్డారు. 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు. ఉద్దేశపూర్వకంగా అక్రమాలు చేయడానికే గత పాలకులు నాటి నివేదికను దాచేశారు. గతంలో పని చేసిన చైర్మన్ పీఏ రూ.4 కోట్ల డబ్బులు లంచంగా తీసుకున్నారు"అని సీఎం వెల్లడించారు.

**నాడు తెలిసే తప్పు చేసి..నేడు ఎదురు దాడా**

"అధికారంలోకి వచ్చాక అన్ని రంగాల్లో ప్రక్షాళన చేయటంలో భాగంగా తిరుమల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకున్నాం. నెయ్యి ట్యాంకర్ల నుంచి శాంపిళ్లు తీయించాం. శాంపిళ్లు తీసి ఎన్డీడీబీకి పంపాం. ఇక సిట్ నివేదిక చూస్తే అన్ని రసాయనాలు, పామాయిల్తో నెయ్యి తయారు చేసినట్టు వెలుగు చూసింది. భగవంతుడు అంటే లెక్కలేని తనంగా వ్యవహరించారు. హైందవం పట్ల జగన్ కు విశ్వాసం లేదు. తిరుమల లడ్డూ విషయంలో దుర్మార్గం, మహాపాపం చేశారు. చరిత్రలో శ్రీవేంకటేశ్వర స్వామితో ఎవరూ ఆటలాడుకోలేదు. బ్రిటీషర్లు కూడా సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించారు. వాళ్లకంటే హీనంగా గత పాలకులు వ్యవహరించారు. నాడు లడ్డూ కల్తీకి పాల్పడిందే కాక ఇప్పుడు మళ్లీ ఎదురుదాడి చేసి, జరిగిన ఘటనను డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. సీబీఐ నివేదికలో కల్తీలేదని ఎక్కడా నిర్ధారించలేదు. కరడు గట్టిన నేరస్తులు అసత్యాన్ని ఎలా నమ్మించాలో ప్రయత్నిస్తారు. ఇప్పుడు వైసీపీ అదే పని చేస్తోంది. ఏ ల్యాబ్లో అయినా ఒకే తరహా నివేదిక వచ్చింది. టీటీడీ బోర్డు చైర్మన్ కు, పర్చేజ్ కమిటీకి తెలిసే ఈ నిర్ణయాలు జరిగాయి. ఇప్పుడు వాళ్లే ఎదురు దాడి చేస్తున్నారు. దౌర్జన్యం, రౌడీయిజం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవు. గత పాలనలో అంతర్వేది రథం తగలబెడితే, రామతీర్థంలో విగ్రహం ధ్వంసం చేస్తే చర్యలు తీసుకోకుండా తిరిగి మాపైనే ఆరోపణలు చేశారు. బూతులు తిట్టినా భరించాను. వారు ఏం చేసినా నిస్సహాయంగా మిగిలిపోవాలా? నాడు వివేకానందరెడ్డిని హత్య చేసి నాపై ఆరోపణలు చేశారు. ఇప్పుడు శ్రీవారి ప్రసాదం కల్తీ చేసి మళ్లీ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. భక్తుల విశ్వాసం, నమ్మకంపైనా దాడి చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మండిపడ్డారు.

**పరకామణి చోరీని సెటిల్మెంట్లు చేస్తారా?**

"జగన్ మోహన్ రెడ్డికి వేంకటేశ్వరస్వామిపై భక్తి ఉంటే డిక్లరేషన్ పై ఎందుకు సంతకం పెట్టలేదు.? అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా డిక్లరేషన్ పై సంతకం చేశారు. టీటీడీ నిబంధనల ప్రకారం అన్యమతస్తులు డిక్లరేషన్ పై సంతకం చేయాల్సిందే. డిక్లరేషన్ ఇవ్వకుండా ఇష్టానుసారం వ్యవహరించిన వ్యక్తులు మాపై నిందారోపణలు వేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన దోషులు ఎవరైనా, ప్రజల మనోభావాలతో ఆడుకున్న వారిని ఉపేక్షించే సమస్యే లేదు. మానవ సేవే..మాధవ సేవ అంటాం. అలాంటి ఆ భగవంతుడి ప్రసాదాన్నే కల్తీ చేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రతను దెబ్బతీయడానికి కావాలనే చేసిన పనిగా మేం భావిస్తున్నాం. పామాయిల్, లాక్టిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్ లాంటి రసాయనాలు ప్రసాదంలో ఉన్నప్పుడు మహాపాపం కాదా? ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడానికి వీళ్లెవరు. ప్రశ్నిస్తే ఎదురు దాడి చేస్తారా.? ఇష్టప్రకారం చేస్తాను అనే వ్యక్తులకు ప్రజలే సమాధానం చెబుతారు. 219 ఆలయాలపై గత పాలకులు దాడి చేసి అపవిత్రం చేసే ప్రయత్నం చేశారు. శ్రీవారి పరకామణిలో చోరీ కేసులో సెటిల్మెంట్ చేసే ప్రయత్నం చేస్తారా.? ఇదెక్కడి విడ్డూరం? జరిగిన తప్పును సమర్ధించేసి సెటిల్ చేయాలని ప్రయత్నం చేసే వ్యక్తులను ఏమనాలి..? నెయ్యి కల్తీ జరగలేదని సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని నివేదికలో ఎక్కడుంది..? ఏమైనా కలకన్నారా.? క్షమించరాని మహాపాపం చేశారు. ఈ మహాపాపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించలేం. ఉద్దేశపూర్వకంగానే శ్రీవేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయడానికి కుట్ర చేశారు. అన్ని నివేదికలనూ ప్రజల ముందే ఉంచుతాం. తిరుమల శ్రీవారి పవిత్రతను కాపాడుకోవటం మనందరి బాధ్యత. ఈ తరహా విషయాలను ముక్తకంఠంతో ఖండించాలి. తిరిగి ఈ తరహా మహాపచారం చేయాలంటే భయపడాలి. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని వదిలిపెట్టబోం. దోషులను కఠినంగా శిక్షించడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది. తిరుమల పవిత్రతను కాపాడతాం, అదే మాధవ సేవ. ఈ అంశంపై పీఠాధిపతులలోనూ చర్చించి ముందుకు వెళ్తాం."అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**బూతులు తిడితే సహించాలా?**

"ఇష్టానుసారంగా బూతులు మాట్లాడితే సహించాలా.? అసెంబ్లీలో నా కుటుంబంపై మాట్లాడిన బూతుల కారణంగా జీవితంలో తొలిసారి నేను కన్నీళ్లు పెట్టుకున్నాను. ఇప్పుడు మళ్లీ అదే తరహా నన్ను విమర్శిస్తున్నారు. బూతులు తిట్టిన వారిని వెనకేసుకొస్తున్నారు. ఇదీ వారి నైజం. నేను శ్రీ వారి భక్తుడ్ని. శ్రీ వేంకటేశ్వర స్వామి మా ఇంటి కులదైవం. 2003లో టీటీడీలో ప్రాణదానం కార్యక్రమం చేపట్టాం. శ్రీవారి కృపతోనే 23 క్లైమోర్ మైన్స్ దాడి నుంచి బయపడ్డాను. శ్రీ వేంకటేశ్వర స్వామి నాకు పునర్జన్మ ఇచ్చారు"అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# సాగు నీటి సంఘాలు చేసే పనులకు జీఎస్టీ మినహాయింపు

**ప్రతీ ఎకరాకు తాగునీరు అందేలా సాగు నీటి సంఘాలు కృషి - అనంతపురం జిల్లాను పండ్ల తోటల వనంగా మార్చిన ఘనత ఎన్డీఏదే**

**రాయలసీమ ఎత్తిపోతల పేరిట మభ్యపెట్టే ప్రయత్నాలులి లిసాగునీటి సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి,ఫిబ్రవరి 5:లి ప్రతీ ఎకరాకు సాగు నీరు అందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సాగు నీటి సంఘాలు చేసే పనులకు జీఎస్టీ లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఏపీని సమర్థ పాలన, నిర్దిష్ట ప్రణాళికలతో రైతు సానుకూల రాష్ట్రంగా మార్చామని స్పష్టం చేశారు. గురువారం అమరావతిలోని నేలపాడు వద్ద ఉన్న పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన నీరు-ప్రగతి, జల హారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ముందుగా సమావేశ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ...."మన జీవన విధానంలో నీరు చాలా ముఖ్యం. రాయలసీమలో ఊట కాల్వలు ఉండేవి. వాటిలో నీరు సమృద్ధిగా ఉండటంతో పంటలు పండేవి. కాలక్రమంలో నీటిపై నిర్లక్ష్యంతో సమస్యలు వచ్చాయి. సీమ ఎడారిగా మారుతుందని చాలామంది అనేవారు. సీమను రతనాల సీమ చేయాలని ఎన్టీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి నాడు తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణం. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నీరు-చెట్టు వంటి కార్యక్రమాలు చేపట్టాం. భూగర్భ జలాలు పెంచేందుకు ఇంకుడు గుంతలు సహా అనేక కార్యక్రమాలు చేపట్టాం. దేశంలోనే తక్కువ వర్షపాతం నమోదయ్యే రెండో జిల్లాగా ఉన్న అనంతపురం నేడు పండ్ల తోటల వనంగా మారిందంటే అందుకు ప్రభుత్వ దూరదృష్టే కారణం. ఒక్క ఏడాదిలోనే 10 లక్షల ఇంకుడు గుంతలు తవ్వాం. మైక్రో ఇరిగేషన్ కింద 90 శాతం సబ్సిడీ ఇచ్చి పండ్ల తోటలకు శ్రీకారం చుట్టాం. రాయలసీమను రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిది. భవిష్యత్ లో సీమకు బంగారు భవిష్యత్ ఉంటుంది. హార్టికల్చర్ పై శ్రద్ధ పెట్టాం. నీటిని మనం సమర్థవంతంగా ఉపయోగించుకుంటే కరువు అనే మాటే వినపడదు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలి. పరిగెత్తే నీటిని నడిపించాలి. నడిచే నీటిని నిలబెట్టాలి. నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి. ఒకప్పుడు సీమ అంటే నీరు లేని ప్రాంతం. ఇప్పుడు కోస్తాంధ్రతో పోటీ పడి నీటి వృద్ధి చెందుతోంది."అని సీఎం చెప్పారు. లిక్షేత్రస్థాయిలో సాగునీటి సంఘాల పనితీరు బాగుందిలి "ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చేలా తాగు నీటి సంఘాల అధ్యక్షులు కృషి చేయాలి. సమర్థ నీటి వినియోగంలో రైతుల భాగస్వామ్యం కీలకం. ఈ ఉద్దేశంతోనే 1997లో దేశంలోనే మొదటిసారిగా సాగు నీటి సంఘాలు ఏర్పాటు చేశాం. ఈ వ్యవస్థ ద్వారా 14 లక్షల నీటి సంరక్షణ కట్టడాలు నిర్మించాం. ఎంతో ప్రాధాన్యత కలిగిన సాగునీటి సంఘాలు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురయ్యాయి. గత పాలకులు సాగునీటి సంఘాలు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. ఎన్డీఏ ప్రభుత్వంలో వారి బిల్లులన్నీ క్లియర్ చేశాం. 2024 డిసెంబర్లో 6,047 నీటి వినియోగదారుల సంఘాలకు, 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 58 ప్రాజెక్ట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించాం. నీటి సంఘాల అధ్యక్షులు పనులు సమర్థవంతంగా చేస్తున్నారు. నీటి వినియోగదారుల సంఘాలకు చెందిన ప్రతినిధులు 60 వేల మంది ఉన్నారు. సాగునీటి సంఘాల ప్రతినిధులంతా ఓ సైన్యం తలుచుకుంటే రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయగలరు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.344 కోట్లతో 7,197 ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ పనులు రైతు సంఘాల ద్వారా చేపట్టాం. సాగు నీటి నిర్వహణ పనులను నామినేషన్ పద్ధతిలో అప్పగించే పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. కాలువల నిర్వహణ, నీటి పన్నుల వసూలు, వివాదాల పరిష్కారంలో నీటి వినియోగదారుల సంఘాలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇస్తాం. సమర్థ నీటి నిర్వహణతో జలాశయాలు కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది నారు మళ్లకు మే 15 నాటికే నీరు అందిస్తాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. లిప్రతి ఎకరాకు నీరివ్వడమే నిజమైన జల హారతిలి "నదుల అనుసంధానం జరిగి, ప్రతి ఎకరాకు నీరు ఇవ్వగలిగితే అదే నిజమైన జల హారతి. 2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. సాగునీటిపైనే రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. వ్యవసాయానికి 900 టీఎంసీలు, పరిశ్రమలకు 40 టీఎంసీలు, తాగు నీటి కోసం 200 టీఎంసీల నీరు అవసరం. ప్రతీ ఏటా 1300 టీఎంసీల నీటితో మన రాష్ట్ర అవసరాలు తీరతాయి. మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయి. వీటన్నిటిలో 1300 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలం. ఈ ఏడాది 862 టీఎంసీల నీళ్లు మన జలాశయాల్లో ఉంది. మన ప్రాజెక్టులను ఈ ఏడాది గరిష్టంగా 91 శాతం మేర నింపాం. ప్రస్తుతం మన జలాశయాల్లో రూ. 846 టీఎంసీల మేర నీటి నిల్వలు ఉన్నాయి. ఏపీ జీవ నాడి పోలవరాన్ని గత ప్రభుత్వం గోదావరిలో కలిపేసింది. దుర్మార్గపు పాలనలో నిర్లక్ష్యం వల్ల డయాఫ్రాంవాల్ దెబ్బతిని అదనంగా రూ.1000 కోట్లు ఖర్చు అయ్యింది. సమయం కూడా వృథా అయ్యింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 2027 జూన్ కంటే ముందే పోలవరం కల సాకారమై జాతికి అంకితం చేస్తాం. పోలవరం పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతాం. పట్టి సీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాం. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ మార్చి లోగా పూర్తి చేసి అనకాపల్లి, విశాఖకు నీరు అందిస్తాం. తారక రామ తీర్థసాగర్ సహా అన్ని ప్రాజెక్టులు రాబోయే మూడేళ్లలో పూర్తి చేసి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేస్తాం. గోదావరి నీళ్లు వంశ ధారకు అనుసంధానం చేస్తాం. పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్ కు తీసుకెళ్తాం. గత పాలకులు వెలిగొండ పూర్తి చేసినట్టు భ్రమ కల్పించారు. ఈ సీజన్ లోనే ప్రాజెక్టును పూర్తి చేసి కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. లిరాయలసీమ ఎత్తిపోతలతో మళ్లీ మభ్యపెట్టే ప్రయత్నాలులి "ఈ ఏడాది గోదావరి నుంచి 5000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయింది. 200 టీఎంసీల వరద జలాలు పోలవరం నుంచి నల్లమల సాగర్ కు తీసుకొస్తాం. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మిస్తుంటే మేము ఏనాడు అడ్డు చెప్పలేదు. ఇదే తరహా స్పందనను తెలంగాణ నుంచి కోరుకుంటున్నాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు చిత్తూరు, మడకశిరకు తీసుకొచ్చాం. రాష్ట్రంలోని అన్ని చెరువులు నింపితే భూగర్భ జలాలు పెరుగుతాయి. అప్పుడు కరువు అనే మాట వినపడదు. మొన్నటి వరకూ ఇంజనీర్లే ప్రణాళికలు తయారు చేసేవారు. నేడు మన సాగునీటి సంఘాల అధ్యక్షులు ఇంజనీర్లు కావాలి. వినూత్న ఆలోచనలతో నీటి సమస్యలు పరిష్కారం చేయాలి. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ చేసి మహాపాపం చేశారు. ఘోర అపచారం చేశారు. రసాయనాలతో నెయ్యి తయారు చేసి ప్రసాదంలో వినియోగించారని తేలింది. వారు చేసిన అపచారం క్షమార్హం కాదు. కూటమి అధికారంలోకి వచ్చాక 20 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు వస్తున్నాయి. 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ప్రధాని మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. ఇతరులపై బురద చల్లటం వైసీపీకి అలవాటైంది. రాయలసీమ ఎత్తిపోతల ద్వ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున మన రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి. రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకెళుతోంది. మిత్రుడు పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. ఇతరులపై బురద వేయడం వైసీపీ వాళ్లకు అలవాటైంది. రాయలసీమ ఎత్తిపోతల అంశంతో మళ్లీ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభించిన ఆ ప్రాజెక్టును ఎన్జీటీ నిలిపేసింది. అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు మళ్లీ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. మచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు ద్వారా అన్ని ప్రాంతాలకూ నీరసిస్తాం. బ్రహ్మంసాగర్, గండికోట, చెర్లోపల్లి తదితర ప్రాజెక్టులకు నీరు రావటం ఎన్డీఏ ఘనతే. సీమలో నీటి ఇబ్బందులు రాకుండా చూస్తాం. అని ముఖ్యమంత్రి అన్నారు. నీటి వినియోగదారుల సంఘాల సమావేశానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కె.అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.






# అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాల పునరుద్ధరణ

**కార్మికులకు ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ - సంజీవనితో అనుసంధానించి వైద్య పరీక్షలు**

**కార్మిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతి నిధి అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రసూతికి రూ.20 వేలు, వివాహానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20 వేల మేర ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం కార్మికశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల్లో ఆధునిక నైపుణ్యాలను, జీవన ప్రమాణాలను పెంచే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలు ఎల్ అండ్ టీ, ఎన్సీసీ, మిట్టల్ సహా వేర్వేరు సంస్థల సహకారంతో వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఏపీలోని కార్మికులు దేశ విదేశాల్లోని ఉపాధి అవకాశాలను దక్కించుకుని అధిక ఆదాయాన్ని ఆర్జించేలా చూడాలని సూచించారు. జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటా బేస్ ను రూపొందించాలని.. వారిలో నైపుణ్యాల స్థాయిని అంచనా వేయాలని ముఖ్యమంత్రి కార్మిక శాఖకు నిర్దేశించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ డేటా బేస్ ను అనుసంధానించటంతో పాటు కార్మికులు లేటరల్ ఎంట్రీ ద్వారా వివిధ కోర్సులు అభ్యసించి ఉన్నత విద్యార్హతను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు గణనీయంగా పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. సిమ్యులేషన్ ల్యాబ్స్ సహా ఆధునిక శిక్షణ నైపుణ్యాల ద్వారా ఉత్పాదకత పెంచే అంశంపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ రంగాలకు అవసరమైన ఆధునిక పనిముట్లను కూడా కార్మికులకు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఏపీలో ఉన్న కార్మికుల్లో సాంకేతిక పరమైన నైపుణ్యాలు పెరిగితే అధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది కార్మికులకు నైపుణ్యాలు పెంచేందుకు అనువుగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్కిల్డ్ లేబర్ ను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న వివిధ భారీ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కూడా మన యువతకు అవసరమని ఆయన అన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను మైక్రో ఎంట్రప్రెన్యూర్లగానూ ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ తో పాటు కార్మిక శాఖ ద్వారా



రూ.2.5 లక్షల వరకూ ఉచిత వైద్య చికిత్సలు ఆపై ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా భరించేలా చూడాలని స్పష్టం చేశారు. గతంలో కార్మికుల సంక్షేమం కోసం కనస్ట్రక్షన్ వర్కర్ వెల్ఫేర్ ఫండ్ను టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కార్మికుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆ శాఖ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

● బీఆర్ఎస్ పాలన లో అభివృద్ధి శూన్యం
● బీఆర్ ఎస్, బీజేపీ ఒక్కటే
● అధికార పార్టీ అభ్యర్థల ను గెలిపిస్తే మరింత అభివృద్ధి
● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అధికార పార్టీ అభ్యర్థలను గెలిపిస్తే అభివృద్ధి మరింత సాధ్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం హుస్నాబద్లో ఎన్నికల ప్రచారంలో భారీ ర్యాలీతో స్థానిక కార్యకర్తలు నాయకులతో కలిసి గడపగడప కు వెళ్తూ మహిళలు ,వృద్ధులు , ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటు అభ్యర్థించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.హుస్నాబాద్ పట్టణంను ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తున్నామని 20 స్థానాలు గెలిపిస్తే తనకు మరింత ప్రోత్సాహన్నిస్తే అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతామన్న మంత్రి. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు చేస్తున్నాం.. ఎల్లమ్మ ఆలయం ,పోచమ్మ ఆలయం అభివృద్ధి చేస్తున్నాం. హుస్నాబాద్ అంటే గౌరవం పెరిగేలా చేశాం. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది.. పీజీ మెడికల్ కాలేజీ వస్తుంది. హుస్నాబాద్ కి నలువైపుల నాలుగు లైన్ రోడ్డు వేస్తున్నాం. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రోడ్లు , డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటికి ప్రత్యేక సౌకర్యాలు కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేశాం. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి సెట్విన్ శిక్షణ ఇస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నాం.. గతంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ..పట్టణంలోనే 500 ఇల్లు ఇచ్చాం. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. గతంలో తినే పరిస్థితి లేని దొడ్డు బియ్యం వచ్చేది. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీలేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థలనే గెలిపించాలని స్థానిక ప్రజలకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# నాలుగు వారాల్లో డిజిపిని నియమించండి

**తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్పై గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ యూపీఎస్సీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలంటూ దాఖలైన పిటిషన్పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. వాదనలు వినిపించి విచారణను ముగించింది. ఇటీవల తెలంగాణ హైకోర్టు డీజీపీ నియామకాన్ని సవాల్ చేసిన పిటిషన్ను కొట్టివేస్తూ.. పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని యూపీఎస్సీతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది సుప్రీం కోర్టు. ఈ ప్రక్రియను యూపీఎస్సీ, తెలంగాణ ప్రభుత్వం సమన్వయంతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీం న్యాయస్థానం సవరించింది. గత ఏప్రిల్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని యూపీఎస్సీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.సుప్రీంకోర్టు తీర్పుతో తెలంగాణలో రెగ్యులర్ డీజీపీ నియామకంపై నెలకొన్న అనిశ్చితి తొలిగే అవకాశం కనిపిస్తోంది. నాలుగు వారాల్లో నియామకం పూర్తి కావాల్సి ఉండటంతో రాష్ట్ర పోలీస్ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

# ప్రారంభమైన మేడారం హుండీల లెక్కింపు

● సుమారు రూ.40 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా ● ఈసారి జాతర లో 788 హుండీలు ఏర్పాటు

**హనుమకొండ టీటీడీ కల్యాణమండపంలో ఏర్పాట్లు**

**లెక్కింపును ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మేడారం మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ లెక్కింపు ప్రక్రియను గురువారం ప్రారంభించారు. దీని కోసం దాదాపు పది రోజుల సమయం పట్టనుందని అధికారులు చెబుతున్నారు. ఈసారి మేడారంలో 788 హుండీలను అధికారులు ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు మేడారం జాతరకు తరలివచ్చి తమ కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మేడారం మహాజాతర అమ్మవార్లు వనప్రవేశం చేయడంతో పరిసమాప్తమైన నేపథ్యంలో హుండీల లెక్కింపు ప్రక్రియ ఈరోజు మొదలవడంతో హనుమకొండ నగరంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను చేశారు. మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయ కొట్టి లెక్కింపును లాంఛనంగా ప్రారంభించగా ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. : సమ్మక్క సారలమ్మ గద్దెల చెంత 588, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల చెంత 152 చొప్పున ఇంకా వడి బియ్యం కోసం 3, తిరుగువారం కోసం 40 మొత్తం 788 హుండీలను ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ సిబ్బంది, సేవా సమితి నుంచి 500 మంది సభ్యులు ఈ లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. దీనికోసం పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.వేలల్లో మొదలై కోట్లకు చేరిన అమ్మవారి కానుకలు : సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వచ్చే కానుకలు తొలుత వేలు, ఆ తర్వాత లక్షల్లోకి చేరి క్రమంగా కోట్లకు చేరుకుంది. 2018 సంవత్సరంలో రూ. 8.14 కోట్లు, 2020లో రూ. 9.87 కోట్లు, 2022లో రూ. 12.45 కోట్ల ఆదాయం వచ్చిందని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. 2024 జాతరలో రూ.13 కోట్ల మేర ఆదాయం వచ్చింది. ఈసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతరకు భక్తులు భారీగా పోటెత్తినందున ఆదాయం కూడా అదే రీతిలో పెరుగుతుందని ప్రభుత్వ యంత్రాంగం భావిస్తోంది.తిరుగువారం పండుగకూ తగ్గని భక్తులు :ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గత నెల 28 నుంచి 31 వరకూ మహాజాతర అంగరంగ వైభవంగా జరిగింది. వనమంతా సందడి నెలకొని పరిసరాలు జన మేడారంగా మారిన152 చొప్పున ఇంకా వడి బియ్యం కోసం 3, తిరుగువారం కోసం 40 మొత్తం 788 హుండీలను ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ సిబ్బంది, సేవా సమితి నుంచి 500 మంది సభ్యులు ఈ లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. దీనికోసం పోలీసులు పటిష్టమైన దృశ్యాలు చూశాం. ఈసారి మేడారంలో 788 హుండీలను అధికారులు ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు మేడారం జాతరకు తరలివచ్చి తమ కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. హనుమకొండ నగరంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను చేశారు.

సూర్య
www.suryaa.com

# సినిమా

## సంగీత్ శోభన్ హీరోగా 'రాకాస'

'కమిటీ కుర్రోళ్లు' వైవిధ్యమైన కంటెంట్ బేస్డ్ మూవీని నిర్మించి తొలి చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపును సంపాదించుకుని సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా అందరి దృష్టిని ఆకర్షించారు నిహారిక కొణిదెల. ఇప్పుడు నిహారిక జీ స్టూడి యోస్ సమర్పణలో తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో నిర్మిస్తోన్న లేటెస్ట్ మూవీ 'రాకా స'.మ్యాడ్ మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో నటుడిగా మెప్పించిన సంగీత్ శోభన్ తొలి సారి సోలో



హీరోగా ఇందులో నటిస్తున్నారు. మాన స శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా గ్లింప్స్, టైటిల్ మోషన్ పోస్టర్‌కు ఆడియెన్స్ నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. సంగీత్ శోభన్ సోలో హీరోగా తనదైన కామెడీ టైమింగ్‌తో నవ్విస్తూ మెప్పించబోతున్నాడనే ఎగ్జయిట్‌మెంట్‌తో అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 3న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు.

## మీర్జాపురం రాణి కృష్ణవేణి

### అరుదైన భగీరథ ప్రయత్నం

శకపురుషుడు, తారకరామం, నాగలాదేవి, మీర్జాపురం రాణి కృష్ణవేణి లాంటి పరిశోధనాత్మక గ్రంథాలను రచించిన భగీరథ డాక్టరేటుకు అర్హుడు, నేను యూనివర్సిటీ లో ఉంటే డాక్టరేట్ ఇప్పించేవాడిని అని తెలుగు సినిమా రచయితల సంఘం అధ్యక్షుడు పరుచూరి గోపాలకృష్ణ చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ రచించిన మీర్జాపురం రాణి కృష్ణవేణి పుస్తక పరిచయ కార్యక్రమం గురువారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా వచ్చిన గోపాల కృష్ణ మాట్లాడుతూ..




ఎన్. టి. రామారావు గారిని తెలుగు సినిమా రంగానికి పరిచయం చేసిన కృష్ణవేణమ్మ అంటే నాకు ఎంతో గౌరవం, అలాంటి కృష్ణవేణమ్మ జీవిత చరిత్రను వెలువరించిన భగీరథను, నిర్మాత అనురాధాదేవిని నేను మన సారా అభినందిస్తున్నా అని చెప్పారు గోపాలకృష్ణ.

## కిల్లర్ నుంచి పవర్ ఫుల్ విలన్ మనీష్ గిలాడ

జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా కిల్లర్. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్‌రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను



ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్‌పై పూర్వాజ్, పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిసున్నారు. త్వరలో ఈ మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ సినిమా నుంచి ఈ రోజు విలన్ క్యారెక్టర్‌లో టాలెంటెడ్ యాక్టర్ మనీష్ గిలాడను పరిచయం చేశారు. ప్రతినాయకుడిగా మనీష్ గిలాడ పవర్ ఫుల్ లుక్ లో ఆకట్టుకుంటున్నారు.

## ఫిబ్రవరి 27న థ్రిల్లర్ 'మృత్యుంజయ్'

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు ఎప్పటికప్పుడు వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ వారి హృదయాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన తాజా చిత్రం 'మృత్యుంజయ్'. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. రమ్య గున్నం సమర్పణలో లైట్‌బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ మూవీ 'సామజవరగమన' మూవీ తర్వాత శ్రీవిష్ణు, రేబా జాన్ జంటగా నటిస్తున్నారు. 'మృత్యుంజయ్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 27న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. పోస్టర్‌ను గమనిస్తే..పేపర్లతో నిండిన రోడ్డుపై నిలబడిన శ్రీవిష్ణుని గమనించవచ్చు. ఈ విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. పక్కా ప్రమోషన్స్, ఉత్కంఠతభరితమైన కథాంశంతో 'మృత్యుంజయ్' మూవీ ప్రేక్షకులను మెప్పించేలా రూపొందుతోంది. హీరో శ్రీవిష్ణు స్టైల్లో ఆసక్తికరమైన థ్రిల్లర్ మూవీగా మృత్యుంజయ్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి విద్యాసాగర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా కాల భైరవ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. మనీషా ఎ.దత్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.



## ఇండస్ట్రీ రీజినల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన మెగాస్టార్ మన శంకరవర ప్రసాద్ గారు

సంక్రాంతి పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు బాక్సాఫీస్ సంచలనంగా మారింది. ఈ చిత్రం థియేటర్లలో విజయవంతంగా 25 రోజులు పూర్తి చేసుకుని, అన్ని ప్రాంతాలలోనూ అద్భుతంగా కొనసాగుతోంది. ఈ చిత్రం ఇప్పటికే ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు, ఈ చిత్రంలోని వినోదం, భావోద్వేగం, చిరంజీవి మాగ్నటిక్ పెర్ఫార్మెన్స్ కోసం థియేటర్లకు పోటెత్తుతున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో నాల్గవ వారంలో కూడా తన విజయ పరంపరను కొనసాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 375 కోట్ల మార్కును దాటిన ఈ చిత్రం ఇప్పుడు ఆల్-టైమ్ రీజినల్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచి, అద్భుతమైన వసూళ్లను నమోదు చేస్తూనే ఉంది. ఇది చిరంజీవి, అనిల్ రావిపూడి ఇద్దరికీ అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ముఖ్యంగా, ఇది బుక్‌మైషోలో అత్యధిక టిక్కెట్ల అమ్మకాలతో కొత్త రీజినల్ రికార్డును కూడా నెలకొల్పింది. విదేశాలలో 3.5 మిలియన్ డాలర్ల మైలురాయికి చేరువలో ఉంది. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటించిన చిత్రం మరో మైలురాయిని చేరుకోవడానికి సిద్ధమౌతోంది. 400 కోట్ల మార్కును చేరుకునే దిశగా దూసుకుపోతోంది.





## ప్రేక్షకుల డబ్బుకి, సమయానికి, విజ్ఞతకి పెద్ద పీఠ వేసేలా 'యుఫోరియా'

భూమిక ప్రధాన పాత్రలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం 'యుఫోరియా'. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాతలుగా సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో గురువారం గ్రాండ్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో.. సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ మాట్లాడుతూ .. '1992లో 'లాఠీ' చిత్రంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. ఇన్నేళ్ల కెరీర్‌లో ఇది నా 14వ సినిమా. నా మొదటి చిత్రానికి ఎలా ఫీల్ అయ్యానో ఇప్పుడు కూడా అదే ఫీల్‌తో ఉన్నాను. ఓ మంచి కథను, కొత్త కథను మరింత కొత్తగా చెప్పే ప్రయత్నం చేశాను. నేను ప్రేక్షకుల దేవుళ్లని నమ్ముతాను. నేను వారి టైంకి, డబ్బుకి, విజ్ఞతకి విలువ ఇస్తాను. నేను వాటిని దృష్టిలో పెట్టుకునే ఈ 'యుఫోరియా' మూవీని తెరకెక్కించాను. నేను ప్రేక్షకుల డబ్బుని, సమయాన్ని వృథా చేయను. ప్రేక్షకుల విజ్ఞతకి పెద్ద పీఠ వేసేలా ఈ మూవీని రూపొందించాను. 'యుఫోరియా' ప్రేక్షకులందరికీ నచ్చుతుంది. సినిమా చూసిన వారంతా కూడా 'ఏంటండి.. అంత డబ్బులు పెట్టేశారు.. ఇలాంటి కథను ఇంత గొప్పగా, ఇంత భారీ బడ్జెట్‌తో, కొత్త వారితో చేయడం అంటే మామూలు విషయం కాదు' అని అన్నారు. ఇదొక ఫ్యామిలీ ప్రొడక్ట్‌లా తీశారని చాలా మంది మెచ్చుకున్నారు. ఈ కథకు సారా అర్జున్ ఆత్మ. ఆమె ఒప్పుకుంటేనే మూవీ తీయాలని అనుకున్నాను. సినిమా చూశాక ఆ విషయం ఆడియెన్స్‌కి అర్థం అవుతుంది. ఈ సినిమాకి భూమిక బ్యాక్ బోన్. ఆమె చాలా స్ట్రాంగ్ పర్సన్. కానీ ఆమె ఇలా ఎమోషనల్ అవ్వడం ఇదే మొదటిసారి. ఆమెను నేను ఇలా చూడటం కూడా ఇదే మొదటిసారి. వింధ్య వేములపల్లి పాత్రలో ఆమె జీవించారు. విఘ్నేశ్ ఈ సినిమాకి బ్రెయిన్ లాంటివాడు. ప్రస్తుత పరిస్థితులకు అద్దం పట్టేలా ఈ మూవీ ఉందని చూసిన వారంతా ప్రశంసించారు. పృథ్వీ సైతం పాత్రకు తగ్గట్టుగా అద్భుతంగా నటించాడు. స్పాయిల్ కిడ్స్‌ని చూపించేలా రూపొందించిన పాత్రలో లిఖిత గొప్పగా నటించారు. అడాల్‌సెన్స్, పేరెంటింగ్, సోషల్ ఇంపాక్ట్ అనే అంశాలతోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. నా మేధస్సుని ఉపయోగించి కాకుండా ఓ సాధారణ వ్యక్తిలా సమాజాన్ని చూసిన వ్యక్తిగా ఈ మూవీని తీశాను. తెలుగు టైటిల్ పెట్టనందుకు నన్ను క్షమించండి. సినిమా చూసిన తరువాత 'యుఫోరియా' టైటిల్ కరెక్ట్‌గా సెట్ అయిందని అంటారంతా. సమాజంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ఈ కథను అల్లుకున్నాను. ప్రవీణ్ కెమెరా వర్క్ చాలా కొత్తగా ఉంటుంది. కాళ భైరవ బీజీఎం అదిరిపోతుంది. తండ్రికి తగ్గ తనయుడు అని కాళ భైరవ నిరూపించుకుంటాడు. టీం అంతా కూడా ప్రాణం పెట్టి పని చేసింది. 'యుఫోరియా'కి పని చేసిన వారందరికీ మంచి పేరు వస్తుంది. మేం కుటుంబ సమేతంగా ఈ మూవీని నిర్మించాం. ఈ చిత్రాన్ని యూత్, పేరెంట్స్ ఇలా అందరూ వీక్షిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

## శ్రీ చిదంబరం గారు బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను

శ్రీమతి. చింతా వరలక్ష్మీ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు లెజెండరీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి, కథానాయకుడు ఆనంద్ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్.ఎమ్. కీరవాణి మాట్లాడుతూ యంగ్ బ్లడ్ అంతా ఎంతో ఉత్సాహంతో చేసిన సినిమా ఇది. ఈ




సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. అందరూ పుడుతూనే సెలబ్రెటీలు అవ్వరు. ఎవరికైనా ఇలాంటి అనుభవాలు ఉంటాయి. నేను ఇండస్ట్రీలోకి ప్లేబ్యాక్ సింగర్ అవ్వాలని వచ్చాను. కానీ కొద్ది రోజులోనే అది కష్టమని తెలిసిపోయి సంగీత దర్శకుడిగా కొత్త ఉపాధి వెతుక్కున్నాను. అయితే ఇన్ని సంవత్సరాల తరువాత సంగీత దర్శకత్వం నా బ్రెడ్ అండ్ బటర్ అయితే సింగర్‌గా పాడటం అనేది నా హాబిగా మారిపోయింది.శ్రీ చిదంబరంలో నేను పాడిన పాటను నా చెల్లెలు రోజు సుప్రభాతంలా వింటుండేది. నేను దర్శకుడికి ఫోన్ చేయించి అభినందనలు చెప్పించాను. ఈ సినిమాలో పాట పాడినందుకు సంతోషంగా ఉంది. ఈ సినిమాతో అందరికి విజయం అందించాలని కోరుకుంటున్నాను అన్నారు.

## మైత్రి మూవీస్ ద్వారా ఫిబ్రవరి 6న సుమతీ శతకం



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సుమతీ శతకం విడుదలకు సిద్ధమైంది. సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాణంలో, ఎం.ఎం. నాయుడు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి అంచనాలు ఉన్నాయి. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, టీజర్, ట్రైలర్ ఇంకా పాటలకు మంచి స్పందన లభించింది. పాటల్లో అమర్దీప్ వేసిన స్టెప్పులకు ప్రేక్షకుల నుండి మంచి అభినందనలు లభించాయి. సుభాష్ ఆనంద్ సంగీతం పాటలకు మరింత ప్రాముఖ్యతను పెంచింది. రాయలసీమ ప్రాంతంలో ఇప్పటికే ప్రమోషన్స్ టూర్ లో చక్కటి స్పందన తెచ్చుకుంది సుమతి శతకం చిత్ర బృందం. అందరికీ అందుబాటు ధరలలో టికెట్లు ఉంటాయని తెలుపుతూ విడుదల తేదీ దగ్గరవుతున్న ఈ సమయంలో చిత్ర బృందం మీడియా వాడుతూ ఇంటరాక్ట్ అవుతూ ఇటీవలే ఒక ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. హీరో అమర్దీప్ చౌదరి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఒక సామాన్య స్థాయి నుండి మొదలై ఎన్నో సంవత్సరాలు కష్టపడి ఈరోజు ఇక్కడ వరకు వచ్చాను. నాకు వచ్చిన ప్రతి అవకాశం ఉపయోగించుకుంటూ ఇప్పుడు ఎంతో మహత్తరమైన అవకాశం సుమతీ శతకం ద్వారా మీ ముందుకు వచ్చాను. ఒక్క ఛాన్స్, ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి. నన్ను నేను నిరూపించుకుంటాను. నాకు ఈ సినిమాతోనే మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాతో మీ అందరికీ మా దర్శక నిర్మాతలు గురించి చెప్పాలి.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044